APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | మంగళవారం | 26 మే 2026 | సంపుటి : 17 | సంచిక : 255 | పేజీలు : 12 | వెల : 5/-



నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు 2 లో..

**రిపోర్టర్లు కావలెను**
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్

# విరబూసిన దేశీయ పద్మాలు



- అట్టహాసంగా పద్మ పురస్కారాల ప్రదానం
- పలువురికి అవార్డులు అందజేసిన రాష్ట్రపతి
- కార్యక్రమంలో ప్రధాని మోడీ,అమిత్‌షా హాజరు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానో త్సవం ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు భారత ప్రభుత్వం.. దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్,

మిగతా 2వ పేజీలో..

# హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇల్లు ఒక్కటన్నా చూపండి



- కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్ సవాల్
- బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 24 గంటలు తాగునీరు
- ప్రతి ఇంటికీ మంచినీరు అందించి తీరుతామని హామీ
- నగరంలో ఇందిరమ్మ ఇల్లు ఒక్కటన్నా కట్టారా అని ప్రశ్న
- అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటానని ప్రతీన
- సర్ ప్రక్రియతో జాగ్రత్తగా ఉండాల్సిందేనని హితోపదేశం
- కూకట్‌పల్లి కార్యకర్తల భేటీలో బిఆర్ఎస్ నేత కెటిఆర్


**బతికుంటే సహాయం సున్నా చస్తే దక్కని కనీస మర్యాద**
- వ్యక్తి మృతదేహాన్ని మోసుకెళ్లిన ఘటన దారుణం
- ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు 2 లో..



**హైదరాబాద్, నీలగిరివార్త :**

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ

మిగతా 2వ పేజీలో..



**తాజ్‌మహల్ సందర్శించిన మార్కో రుబియో**
గంటన్నరపాటు అక్కడ గడిపిన రుబియో జంట 2 లో..

# 'కాక్రోచ్'పై అత్యవసర విచారణ



- అంతగా భావోద్వేగానికి గురికావద్దు
- తిరస్కరించిన చీఫ్ జస్టిస్ ధర్మాసనం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ ఇటీవల నిరుద్యోగులను కాక్రోచ్‌లతో పోల్చడం, అవి కాస్తా వివాదం కావడం, వివాదాస్పద వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో కాక్రోచ్ జనతా పార్టీ వైరల్ అయింది. కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి సంబంధించిన పిటీషన్‌ను అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే

మిగతా 2వ పేజీలో..

కాక్రోచ్ గ్రూప్‌లో అంతా పాకిస్తానీయులే : కిరణ్ రిజిజు 2 లో..



**పెట్రో ధరల పెంపు ఎవరి కోసం**
- ఎవరి లాభంకోసం ధరలు పెంచుతున్నారు
- కేంద్రం తీరుపై మండిపడ్డ మల్లికార్జున ఖర్గే

2 లో..

# మహిళలు కోటీశ్వరులు కావాలి!

- ఆదానీ, అంబానీలను మించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్లు
- సోలార్ పవర్, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ఎదగాలి
- రుణపరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నాం
- రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటుకు సహకారం
- 8వేల స్వయం సహాయక భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన
- మహిళా సంఘాలతో నేరుగా మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి ఆదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి

మిగతా 2వ పేజీలో..

# దుర్భర పరిస్థితుల్లో తెలంగాణ రైతులు

- ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అబద్ధాలు
- ఎన్సాన్‌పల్లి ఐకెపి సెంటర్ సందర్శించిన హరీష్ రావు

**సిద్దిపేట, నీలగిరివార్త :**

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అరిగోస పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. యూరియా, సాగునీరు, కరెంట్ సరఫరా, పండిన పంట కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయ్యిందన్నారు. రైతులు ఇంత బాధపడటం మొట్టమొదటి సారి చూస్తున్నామన్నారు. సిద్ది పేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్లో వరి ధాన్యాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. గతంలో ఈ ప్రభుత్వం ఉన్నా

మిగతా 2వ పేజీలో..



**దమ్ముంటే మాటపై నిలబడు!**
- పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించు
- సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్
- ముఖ్యమంత్రికి లేఖ రాసిన తన్నీరు

2 లో..

# నదీ జలాల సమస్య పరిష్కారానికి కృషి


- కర్ణాటక, తెలంగాణ మంత్రుల భేటీ
- పరస్పర అవగాహనతోటే కృష్ణా జలాల వినియోగం
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలపై సమిష్టి చర్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్రనీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణా - కర్ణాటక మధ్య కృష్ణా జలాల వినియోగం, తాగు, సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్

మిగతా 2వ పేజీలో..



**త్రిశంకు స్వర్గంలో పర్యాటకులు**
- కేబుల్ కార్లలో సాంకతిక లోపం
- గంటల పాటు గాల్లోనే 300మంది పర్యాటకులు
- క్షేమంగా కిందకు దించిన అధికారులు

2 లో..

**మహారాష్ట్రలో లోయలోకి దూసుకెళ్లిన స్కార్పియో**
8 మంది మృతి 2 లో..

**తమిళనాట అన్నా డిఎంకెకు ఝలక్**
- ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా
- టీవీకేలో చేరే అవకాశం

2 లో..

# స్టార్టప్‌లకు రతన్ టాటా హబ్ ప్రోత్సాహం

- వంద యూనికార్న్ సంస్థల ఏర్పాటు లక్ష్యం
- విలేజ్ టూ గ్లోబల్ మా ప్రభుత్వ నినాదం
- దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలే ఊతం
- విజయవాడ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్‌లో చంద్రబాబు



**అమరావతి, నీలగిరివార్త :**

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ అని.. దీనిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమని ఉద్ఘాటించారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు.. మరో పరిశ్రమకు ముడిసరుకుగా మారుతుందని వివరించారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్ఎంఈ ఎకోసిస్టమ్ తయారు కావాలని ఆకాంక్షించారు. సోమవారం విజయవాడలో ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ - 2026 జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) వెన్నెముక అని చంద్రబాబు అన్నారు. ఈ రంగం యువత కలలకు వేదికని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్‌లో స్టాళ్లను సందర్శించి, స్టార్టప్ సంస్థలు

మిగతా 2వ పేజీలో..

# బహిరంగ ప్రదేశాల్లో నమాజ్ నిషేధం

- అలాగే జంతుబలులు కూడా నిషిద్ధం
- అధికారులను ఆదేశించిన యూపి సిఎం యోగి

**లక్నో, నీలగిరివార్త డెస్క్ :**

దేశవ్యాప్తంగా బక్రీద్ వేడుకలకు సన్నాహాలు జరుగుతున్నవేళ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం ప్రకటించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. బక్రీద్ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో నమాజ్‌ల నిర్వహణ, జంతుబలిని అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు లఖ్‌నవూలో సోమవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం యోగి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు కేవలం మసీదులు, ఈద్గాహ్‌ల పరిధిలోనే జరగాలని.. రోడ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో అనుమతి ఉండదని తెలిపారు. ఒకవేళ అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే పరిస్థితి ఉంటే షిఫ్టుల్లో నమాజ్ నిర్వహించాలని సూచించారు. అలాగే.. జంతుబలి విషయంలోనూ కఠిన నిబంధనలు

మిగతా 2వ పేజీలో..



**హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక ఊరట**
- రూ.13,600 కోట్ల రుణ సదుపాయానికి ఒప్పందం

2 లో..



**ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు**
- అప్రమత్తమయిన కేంద్ర ప్రభుత్వం
- అధికారులతో సమీక్షించిన జెపి నడ్డా

2 లో..

# నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

**పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు**



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరల సవరణలో భాగంగా లీటర్ పెట్రోల్‌పై రూ. 2.61, డీజిల్‌పై రూ. 2.71 పెంచినట్లు వెల్లడించాయి. ఈ సవరించిన ధరలు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా గత పది రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ఇంధన ధరలు పెరగడం గమనించదగ్గ విషయం. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ లీటరుకు రూ. 102. 12, డీజిల్ రూ. 95. 20కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ. 115. 58, డీజిల్ రూ. 103. 74గా నమోదవగా, విజయవాడలో పెట్రోల్ ధర రూ. 117. 19, డీజిల్ రూ. 104. 88కు పెరిగింది.

# తమిళనాట అన్నా డీఎంకెకు ఝలక్

**ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా.. టివికెలో చేరేందుకు గ్రీన్ సిగ్నల్**

**చెన్నై, నీలగిరివార్త డెస్క్ :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం చవిచూసిన అన్నాడీఎంకేకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. సోమవారం ఆ పార్టీ ఎమ్మెల్యేలు ముగ్గురు రాజీనామా చేసి, ఆ తర్వాత టీవీకే మంత్రి ఆదవ్ అర్జునను కలిశారు. మరగతం కుమారవేల్, జయకుమార్, సత్యభామ తమ రాజీనామా లేఖలను అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌కు సమర్పించారు. ఇటీవల తమిళనాడు అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో టీవీకే ప్రభుత్వానికి.. సీవీ షణ్ముగం నేతృత్వంలో 20 మందికి పైగా అన్నాడీఎంకే అసమ్మతి ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. వారిలో ఇప్పుడు రాజీనామా చేసిన వారు కూడా ఉన్నారు. దీంతో మదురాంతకం, ధారాపురం, పెరుందురై నియోజకవర్గాలు ఖాళీ అయ్యాయి. ఇప్పుడు మళ్లీ అక్కడ ఉప ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.

# హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక ఊరట

**రూ.13,600 కోట్ల రుణ సదుపాయానికి ఒప్పందం**

**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్ మెట్రో రైలుకు భారీ ఆర్థిక ఊరట చేకూరింది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్‌తో (ఐఆర్ఎఫ్‌సీ) హైదరాబాద్ మెట్రో కీలక రీఫైనాన్సింగ్ ఒప్పందం కుదుర్చుకుంది. రూ. 13,600 కోట్ల రుణ సదుపాయానికి సంబంధించిన ఈ ఒప్పందంపై సోమవారం ఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబే, తెలంగాణ సీఎస్ రామకృష్ణరావు సమక్షంలో ఈ ఒప్పంద పక్రియ పూర్తయింది. హైదరాబాద్ మెట్రోకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చే కీలక అడుగుగా ఈ ఒప్పందాన్ని అధికారులు అభివర్ణించారు.

# పెట్రో ధరల పెంపు ఎవరి కోసం

**కేంద్రం తీరుపై మండిపడ్డ మల్లికార్జున ఖర్గే**



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశంలో రోజురోజుకు పెరుగుతోన్న ఇంధన ధరలపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజూవారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ. 71. 41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026నాటికి రూ. 102. 12కు చేర్చిందనిఎద్దేవా చేశారు. రెండు వారాల లోపే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఇది నాలుగో సారి అని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదన్నారు. గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ. 43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు.

# మహారాష్ట్రలో లోయలోకి దూసుకెళ్లిన స్కార్పియో

**ఎనిమిది మంది సంఘటనా స్థలంలోనే మృతి**

**ముంబై :** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. రాయగఢ్‌లోని అంబెనాలి ఘాట్ సమీపంలో నదీ లోయలోకి స్కార్పియో వాహనం దూసుకెళ్లిన ఘటనలో ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను వెలికితీసేందుకు సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. మహాబలేశ్వర్, పొలాద్‌పూర్ మధ్య ఉన్న అంబెనాలి ఘాట్ వద్ద ఈ ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో వాహనంలో 8 మంది ప్రయాణికులునట్లు సమాచారం. నది సుమారు 500 నుంచి 700 అడుగుల లోతు వరకు ఉంటుందని అంచనా. స్కార్పియో ఎస్‌యూవీ సతారా జిల్లాలోని ఆస్‌గావ్‌కు ప్రాంతానికి చెందినదిగా పోలీసులు గుర్తించారు. బాధితులంతా సతారాకు చెందినవారేనని తెలుస్తోంది.

# తాజ్‌మహల్ సందర్శించిన మార్కో రుబియో



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తాజ్ మహల్ అందానికి ఫిదా అయ్యారు. భారత్ పర్యటనలో భాగంగా ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించారు. ఆయనతో పాటు భార్య జెనెట్ రుబియో, భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియోగోర్ కూడా తాజ్‌మహల్‌ను సందర్శించారు. ఈ నేపథ్యంలో తాజ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తాజ్ మహల్ వద్ద దాదాపు గంటన్నర పాటు గడిపిన రుబియో దంపతులు సందర్శకుల పుస్తకంలో ప్రత్యేక సందేశం రాశారు. 'ప్రపంచంలోనే గొప్ప సంపదను సందర్శించేందుకు మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు' అంటూ రుబియో దంపతులు సంతోషం వ్యక్తం చేశారు.

# త్రిశంకు స్వర్గంలో పర్యాటకులు

**కేబుల్ కార్లలో సాంకతిక లోపం.. క్షేమంగా కిందకు దించిన అధికారులు**

**శ్రీనగర్, నీలగిరివార్త డెస్క్ :** ఉత్తర కశ్మీర్‌లోని ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన గుల్మార్గ్‌లో సోమవారం భారీ ప్రమాదం తృటిలో తప్పింది. ఇక్కడి ప్రముఖ ఆకర్షణ అయిన 'గోండోలా కేబుల్ కార్' సర్వీస్‌లో అకస్మాత్తుగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో సుమారు 300 మంది పర్యాటకులు గాల్లోనే చిక్కుకుపోయారు. కేబుల్ కార్లు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో లోపల ఉన్న ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. కొన్ని గంటలపాటు ప్రయాణికులు గాల్లోనే ఉండిపోవడంతో అక్కడ ఉత్కంఠభరిత వాతావారణం నెలకొంది. గమనించిన స్థానికులు రక్షణ బలగాలకు సమాచారం అందించారు. ఇండియన్ ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ దళాలతో పాటు స్థానిక పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించిన ఆయన.. సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. పర్యాటకులందరినీ సురక్షితంగా బయటకు తీసుకురావడమే తమ మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేశారు.

# బతికుంటే సహాయం సున్నా.. చస్తే దక్కని కనీస మర్యాద

- వ్యక్తి మృతదేహాన్ని మోసుకెళ్లిన ఘటన దారుణం
- ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో పరిస్థితి చాలా దారుణంగా దిగజారిపోయిందని ఆరోపించారు. ఒక మృతదేహాన్ని కుటుంబ సభ్యులే భుజాలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బతికి ఉన్నప్పుడు సహాయం లేకపోయినా, మరణానంతరం కనీస గౌరవం కూడా దక్కని పరిస్థితికి తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకెళ్లిందని ధ్వజమెత్తారు. ఈ మేరకు సామాజిక మాధ్యమ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఓ పోస్టు పెట్టారు. పేదల అంతిమయాత్ర కూడా గౌరవప్రదంగా సాగాలని కేసీఆర్ హయాంలో భావించి, మృతదేహాల తరలింపునకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. అదే మానవత్వం, అదే ప్రజల గౌరవాన్ని కాపాడే పాలన అని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసోందని.. ప్రజలకు అవసరమైన కనీస వసతులను అందించడంలో ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. పోస్టర్లు, సభలు, పర్యటనలు, హెలికాప్టర్ల కోసం ప్రజల డబ్బును ఖర్చు చేస్తున్నారని, కానీ పేదలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆగ్రహించారు. రాజకీయ కక్షసాధింపులు, విమర్శలు, ప్రచార హోరులోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిమగ్నమైందని విమర్శించారు. ప్రజల కష్టాలు, సమస్యలు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో పాలన సాగిందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన మార్పు ఇదేనా? అని ప్రశ్నించారు. తెలంగాణ గౌరవాన్ని వీధుల్లోకి లాగడానికే ప్రజలు ఈ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారా..? అని నిలదీశారు. నాయకుల పాదయాత్రలకు విలాసవంతమైన బస్సులు, ప్రచారాలకు ప్రభుత్వ వనరులు ఉపయోగించే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, పేదల అంతిమయాత్రకు కనీస గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ ఘటన కేవలం ఒక కుటుంబం విషాదం మాత్రమే కాదని, తెలంగాణ సమాజాన్ని కుదిపేస్తున్న పరిస్థితికి నిదర్శనమని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# దమ్ముంటే మాటపై నిలబడు!

- పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించు
- సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్
- ముఖ్యమంత్రికి లేఖ రాసిన తన్నీరు

**హైదరాబాద్, నీలగిరివార్త :**



కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన నేపథ్యంలో చోద్యం చూడటం మానేసి, వెంటనే రాష్ట్ర వ్యాట్ తగ్గించి, ప్రజలకు ఉపశమనం కలిగించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ లేఖ రాశారు. 'పెట్రోల్, డీజిల్ ధరలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి, రాష్ట్ర పన్నులు తగ్గించాలి' అని నాడు పీసీసీ హోదాలో ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, నేడు అధికారంలో ఉండి ఎందుకు వ్యాట్ తగ్గించడం లేదని నిలదీశారు. ప్రతిపక్షాలపై అడ్డగోలుగా మాటలు దంచుడు కాదు.. దమ్ముంటే మాట మీద నిలబడి పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలు దించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. వారంలో నాలుగు సార్లు ఫ్యూయల్ ధరలు పెంచి కేంద్రం ప్రజలపై పెను భారం మోపితే, మరోవైపు రేవంత్ రెడ్డి రాష్ట్ర పన్నులు తగ్గించకుండా ప్రజల నడ్డి విరిస్తున్నారని మండిపడ్డారు. పెరిగిన సాగు ఖర్చులు భరించలేక రైతులు సతమతమవుతుంటే, మరో వైపు పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు రైతుల పరిస్థితి తయారైందన్నారు. రవాణా రంగం తీవ్ర సంక్షోభానికి లోను కావడంతో ద్రవ్యోల్బణం పెరిగి అన్ని వర్గాల ప్రజల జీవనంపై ప్రతికూల ప్రభావం పడుతున్నదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు, పన్నుల భారం వల్ల ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పొలం దున్నాలన్నా డీజిల్ భారం..సామాన్యుడు బైక్ తీయాలన్నా పెట్రోల్ భారం.. ఆటో సోదరుడి బతుకు బండి నడవాలన్నా ఇంధన భారం.. పెరిగిన ధరలు ప్రజానీకానికి పెను శాపంగా మారిందన్నారు హరీశ్ రావు.

# కాక్రోచ్ గ్రూప్‌లో అంతా పాకిస్తానీయులే

- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలు
- తిప్పి కొట్టిన అభిజిత్ దీప్కే




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మధ్య సోషల్ మీడియా వార్ నడుస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజ్ ప్రారంభించిన ఐదు రోజుల్లోనే రెండు కోట్లకు పైగా ఫాలోవర్లు చేరారు. అయితే, సిజెపి ఫాలోవర్లను ఉద్దేశించి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిని పాకిస్తాన్, జార్జ్ సోరోస్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. దీనిపై అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. సిజెపి ఫాలోవర్లను పాకిస్తాన్ వారిగా చెప్పడాన్ని అభిజీత్ తీవ్రంగా ఖండించారు. తన ఖాతా హ్యాక్ కావడానికి ముందు ఫాలోవర్ల భౌగోళిక వివరాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. అందుకు సంబంధించిన స్క్రీన్ రికార్డింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

# ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు

**అప్రమత్తమయిన కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ఎబోలా వైరస్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తాజాగా ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇక ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సూచనలు చేసింది. జ్వరం, వాంతులు, అకారణ రక్తస్రావం, తలనొప్పి, వంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఎయిర్‌పోర్టు హెల్త్ ఆఫీసర్‌కు ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే వెల్లడించాలని స్పష్టం చేసింది. ఎబోలా కేసులు అధికంగా ఉన్న డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సుడాన్‌కు వెళ్లవద్దని కేంద్రం ఇప్పటికే భారతీయులకు సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు.

# హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇల్లు ఒక్కటన్న చూపండి

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్ధాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీళ్లు ఇస్తామని తెలిపారు.

# విరబూసిన దేశీయ పద్మాలు

మొదటిపేజీ తరువాయి..

పద్మ భూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందికి ఈ పురస్కారం దక్కగా వారిలో ఐదుగురు పద్మవిభూషణ్, 13 మంది పద్మ భూషణ్, 113 మంది పద్మశ్రీలకు ఎంపికయ్యారు. తొలుత సోమవారం 60 మందికి ఈపురస్కారాలు అందచేశారు. కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి. వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి. విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది.

**పద్మపురస్కారాన్ని స్వీకరించిన హర్మన్ ప్రీత్ కౌర్**

ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాన్ని భారత మహిళ క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ స్వీకరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా హర్మన్‌ప్రీత్ పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. టీమిండియా కలను సాకారం చేసి.. మహిళా క్రికెట్ వికాసానికి తోడ్పడిన ఆమెను ఈ సందర్భంగా ముర్ము అభినందించారు. పద్మశ్రీకి ఎంపికైన రోహిత్ శర్మ మాత్రం అవార్డు వేడుకలో కనిపించలేదు.

# మహిళలు కోటీశ్వరులు కావాలి!

మొదటిపేజీ తరువాయి..

శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు.

# నదీ జలాల సమస్య పరిష్కారానికి కృషి

మొదటిపేజీ తరువాయి..

ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలో సోమవారం భేటీ అయ్యారు. కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించ బోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజుకు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు. కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు.

# దుర్భర పరిస్థితుల్లో తెలంగాణ రైతులు

మొదటిపేజీ తరువాయి..

ఇట్లాంటి దుర్భర పరిస్థితులు ఎదురు కాలేదని చెప్పుకొచ్చారు. 'ఉత్తమ్ నీది నోరామోరా.. మొన్న 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అని చెప్పి ఇప్పుడు 70 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అనడం ఎంతవరకు సబబు' అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపంనెట్టడం కాదని..కేంద్రం మెడలు వంచి ధాన్యం కొనాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కోటి మెట్రిక్ టన్నుల ధాన్యంలో 70 లక్షలు కొంటే మిగతా ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలని మాజీ మంత్రి ప్రశ్నించారు. తాలు పెడితే తోలు తీస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. సిద్దిపేట నియోజకవర్గంలో క్వింటాల్‌కు 5 కిలోలు తరుగు తీస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని విమర్శించారు. రోహిణి కార్తె వచ్చినా కల్లాల్లోనే ధాన్యం, రైతులు ఉన్న పరిస్థితి నెలకొందన్నారు.

# 'కాక్రోచ్'పై అత్యవసర విచారణ

మొదటిపేజీ తరువాయి..

న్యాయవాదులు మాత్రం ఈ పిటిషన్ విచారణకు పట్టుబడుతుండడంతో సోమవారం న్యాయవాదులనుద్దేశించి సుప్రీం చీఫ్ జస్టిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దానిపై అంత భావోద్వేగానికి గురికావద్దని ఆయన న్యాయవాదుల్ని కోరారు. కోర్టులో రెండు కీలక ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. కోర్టు పరిశీలనలు వాణిజ్యపరంగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపిస్తూ ఓ పిల్ దాఖలైంది. కాక్రోచ్ జనతాపార్టీ ప్రచారానికి సంబంధించి సిబిఐ విచారణ కోరుతూ మరొక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ రెండు పిల్‌లపై న్యాయవాదులు కోర్టు ముందు ప్రస్తావించగా ఈ పిటిషన్లను అంత అత్యవసరంగా విచారించాల్సిన ఆవశ్యకత ఏమీ లేదని, వాటిని తగిన సమయంలో పరిశీలిస్తామని సిజెఐ సూర్యకాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చీ, వి.ఎం. పంచోలీలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

# స్టార్టప్‌లకు రతన్ టాటా హబ్ ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి..

తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం 38పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని అన్నారు. మహిళా ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేది ఎంఎస్ఎంఈలే. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదిక కావాలి. ఈ వేదిక ద్వారా అనేక ఒప్పందాలకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 550 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తున్నాయి. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదికలు కావాలని చంద్రబాబు అన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో నమాజ్ నిషేధం

మొదటిపేజీ తరువాయి..

అమలు చేయాలని యోగి ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో కుర్బానీ పూర్తిగా నిషేధమని, ప్రభుత్వం నిషేధించిన జంతువులను బలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. కుర్బానీ అనంతరం కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, సరైన పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖను అప్రమత్తం చేశారు సీఎం యోగి. రాష్ట్రంలోని సున్నిత ప్రాంతాలు, ఈద్గాహ్‌లు, మసీదుల వద్ద అదనపు భద్రతా బలగాలను మోహరించాలని ఆదేశించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# దేవరకొండలో ఘనంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిరం





విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికితీసేందుకే సమ్మర్ క్యాంపులు

ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

విజేతలకు బహుమతుల ప్రదానం.. ఒత్తిడిని జయించేందుకే ఈ శిక్షణ

దేవరకొండ నీలగిరి వార్త

విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను మరియు విలక్షణమైన ప్రతిభను వెలుగు తీయడం కోసం వేసవి శిక్షణ శిబిరాలు (సమ్మర్ క్యాంపులు) ఎంతగానో దోహదపడతాయని దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. దేవరకొండ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 11వ తేదీ నుండి ఘనంగా ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరం సోమవారం నాటితో విజయవంతంగా ముగిసింది.?ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన ముగింపు కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపెల్లి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ ముగింపు వేడుకలకు మండల విద్యాధికారి (ఎంఈవో) మాతృ నాయక్ మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వేసవి శిక్షణ శిబిరం ద్వారా విద్యార్థులు కేవలం ఆటలకే పరిమితం కాకుండా, స్పోకెన్ ఇంగ్లీష్, యోగా, డ్రాయింగ్, మ్యూజిక్, డాన్స్ వంటి విభిన్న సృజనాత్మక రంగాలలో ప్రత్యేక శిక్షణ పొందడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడానికి ఒక చక్కని వేదికగా నిలిచిందని పేర్కొన్నారు.
?ఇలాంటి శిక్షణా శిబిరాలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతోపాటు, నిత్య జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని సులభంగా జయించేందుకు ఎంతగానో తోడ్పడతాయని చైర్‌పర్సన్ తెలిపారు. విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఈ శిక్షణ కాలంలో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ షబానా బేగం, తాటికోల్ హెచ్‌ఎం కే. బక్కయ్య, సీనియర్ ఉపాధ్యాయులు ఏజే విజయ్ కుమార్, నక్క కొండయ్య, కే. ప్రవీణ్, డాన్స్ మాస్టర్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం

సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ 2026" పురస్కారం అందజేత

నీలగిరి వార్త,హుజూర్ నగర్

తెలంగాణ సమాజంలో సమాచార హక్కు చట్టం 2005,పౌర హక్కుల రక్షణకై పారదర్శకతకై నిరంతరం శ్రమిస్తున్న "సమాచార హక్కు చట్టం సాధన కమిటీ (ఎస్ హెచ్ సి ఎస్ సి)"కి దక్కిన అరుదైన గౌరవం.ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా సాకారమైంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ నుండి ఈ ఏడాదికి గానూ ఎంపికైన ప్రతిష్టాత్మక "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ 2026 అవార్డును కమిటీ ప్రతినిధులు అత్యంత వైభవంగా అందుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా,విజయవంతంగా ముగిసింది. సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి లతో పాటు కమిటీ ముఖ్య నాయకులు,ప్రతినిధులు ఈ పురస్కారాన్ని స్వీకరించారు.ఈ చారిత్రాత్మక క్షణంలో భాగస్వాములు అయ్యేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జాతీయ,రాష్ట్ర,జిల్లా,గ్రామ స్థాయి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.అవార్డును అందుకున్న అనంతరం రవీంద్రభారతి ప్రాంగణం కమిటీ సభ్యుల హర్షధ్వానాలు, అభినందనలతో మిన్నంటింది.ఇది ప్రతి సభ్యుని నిరంతర కృషికి దక్కిన గౌరవం. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఈ అవార్డు సమాజంలో మనం తెస్తున్న మార్పుకు,మన నిబద్ధతకు దక్కిన సగర్వ నిదర్శనం అన్నారు.నిరంతరం ప్రజాసేవలో భాగస్వాములవుతున్న మన కమిటీ సభ్యులందరి అలుపెరగని కృషి వల్లే ఈ రోజు ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈ గౌరవాన్ని అందుకోగలిగామని అన్నారు.ఈ పురస్కారం భవిష్యత్తులో మన బాధ్యతను మరింత పెంచిందని,ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో మన సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని సగర్వంగా ప్రకటించారు చంటి ముదిరాజ్.తెలంగాణ ప్రభుత్వ అధికారిక పురస్కారాన్ని అందుకుని,సరికొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులందరికీ పలువురు ప్రముఖులు,సామాజిక విశ్లేషకులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అరవింద స్వామి, బాపయ్య,బోగం విష్ణు,ముచ్చర్ల మల్లేష్,మూల జితేందర్ రెడ్డి,గుడ్డేటి ప్రవీణ్,దీపక్ కులకర్ణి,శ్రవణ్,రేపాక కిషన్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉత్తమ్ చొరవతో హుజూర్ నగర్ కు శాశ్వత త్రాగునీరు పనులు ఆరంభం

పైపులైన్లు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, అధికారులు.

నీలగిరి వార్త,హుజూర్ నగర్

హుజూర్ నగర్ పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ బేతవోలు వాటర్ లైన్ అభివృద్ధి పనులను సోమవారం పరిశీలించారు.గత 6 నుండి 7 సంవత్సరాలు బేతవోలు వాటర్ లైన్ తరచూ పాడై పోవడంతో హుజూర్ నగర్ పట్టణ ప్రజలు తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.ప్రజల ఇబ్బందులను గుర్తించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి వాటర్ లైన్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏళ్ల తరబడి శిథిలావస్థలో ఉన్న బేతవోలు వాటర్ లైన్ పునఃప్రారంభం కావడంతో హుజూర్ నగర్ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే పట్టణానికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో హుజూర్ నగర్ అభివృద్ధికి మరిన్ని పనులు చేపడతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,ఎఈ వినోద్, కౌన్సిలర్లు వల్లభుదాస్ కృష్ణ,దగ్గుపాటి కవిత బాబురావు,ఎరగని సుష్మ మురళి, నర్సిరెడ్డి,మీరా,భాష తదితరులు పాల్గొన్నారు.




# న్యాయవాది మొయినుద్దీన్ హత్యను నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ

నీలగిరి వార్తలిహుజూర్ నగర్

ప్రముఖ సీనియర్ న్యాయవాది మొయినుద్దీన్ ను హైదరాబాదులో వాహనంతో ఢీ కొట్టి హత్య చేయడం అత్యంత హేయమైన చర్య అని దోషులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని,దోషులను వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్ .వి.రమణ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ జక్కుల వీరయ్య,లైబ్రరీ సెక్రటరీ ధూళిపాళ శ్రీనివాస్,గేమ్స్,కల్చరల్ సెక్రటరీ రామావత్ అడవి రాముడు,న్యాయవాదులు చనగని యాదగిరి,పసుపులేటి వీరు,రామినేని వెంకటేష్,ఉదారి యాదగిరి,పెండెం సాయి, సాముల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బెలిదే శ్రీనివాసును అత్యధిక ఓట్లతో గెలిపించాలి మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత లక్షాధి

నీలగిరి వార్త, సూర్యాపేట:

పట్టణ ఆర్యవైశ్య సంఘం అద్యక్షులుగా పోటి చేస్తున్న బెలిదే శ్రీనివాసును అత్యధిక ఓట్లతో గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం రవి మహల్ లో బెలిదే శ్రీనివాసులు మద్దతుగా ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో బెలిదె శ్రీనివాసులు యొక్క ఎన్నికల మేనిఫెస్టో ను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేద మద్యతరగతి , ఆర్యవైశ్యుల కోసం , విద్యార్దులు, మహిళల కోసం అనేక పధకాలు ప్రకటించారని అన్నారు. ఈ మేనిఫెస్టో అమలు కావడానికి బెలిదె శ్రీనివాసులు కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వంత స్థలం వున్న ఆర్యవైశ్యులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బెలిదె శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి కట్టుబడి వున్నానని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో ఆర్యవైశ్యుల కోసం కర్మకాండ భవనం నిర్మాణం, అంబులెన్స్ సౌకర్యం, పేద కుటుంబాల వివాహాలకు సహాయం, ఉచిత ఫ్రీజర్ బాక్స్, మహిళలకు బోటిక్, కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.పేద విద్యార్థులకు విద్యా సహాయం, ప్రతిభ కనబరిచిన వారికి సన్మానం, వ్యాపారులకు రుణ సదుపాయం, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల బరిలో నిలిచిన మిట్టపల్లి రమేష్ స్నేహ పూర్వక పోటిలో భాగంగా బెలిదె శ్రీనివాసులు కు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల సత్యనారాయణ, మొరిశెట్టి కోటేశ్వరరావు, మిట్టపల్లి రమేష్, ఉప్పల శ్రవణ్, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మి ప్రసాద్, బిక్కుమల్ల కృష్ణ, గుండా వెంకన్న, బొల్లం సురేష్, బోనగిరి కృష్ణ, సోమ వెంకన్న, సోమ ప్రవీణ్ కుమార్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, పోలా రాధాకృష్ణ, కందిబండ ఉమ మహేశ్వరరావు, పెద్దసంఖ్యలో వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు.



# న్యాయవాది మొయినుద్దీన్ మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ సంతాపం..

కోదాడలో న్యాయవాదుల విధుల బహిష్కరణ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 25

?కబ్జాకు గురవుతున్న వక్ఫ్ బోర్డు భూముల రక్షణ కోసం నిరంతరం పోరాడిన ప్రముఖ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి నిరసనగా సోమవారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ కోసం మొయినుద్దీన్ చేసిన పోరాటాలు, న్యాయపరమైన సేవలు మరువలేనివన్నారు. ఆయన మరణం న్యాయవాద రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. భూకబ్జాలకు వ్యతిరేకంగా నిలబడిన ఒక నిబద్ధత గల వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కోర్టు ప్రాంగణంలో మౌనం పాటించారు. మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సీనియర్ న్యాయవాదులు వై సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరావు, ఈదుల కృష్ణయ్య,కమిటీసభ్యులు జాయింట్ సెక్రెటరీ జానీ పాషా, ట్రెజరర్ కెవి రావు, పెద్దబ్బాయి, ఉయ్యాల నరసయ్య, దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్,తాటి మురళి, రియాజ్, దావీదు, కోదండపాణి, నాగుల్ మీర, గోవర్ధన్, రవీందర్, శ్రవణ్ కుమార్, రేణు, చక్రం, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలకు సౌర విద్యుత్ ప్లాంట్లు...!

నీలగిరి వార్త,

తెలంగాణలో మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భారీ ప్రాజెక్టులను ప్రతిష్టాత్మ కంగా చేపట్టింది. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా,రాజకీ యంగా,సాధికారతను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈరోజు నుంచి ఈ నెల 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహిస్తుంది, ప్రజా పాలన -ప్రగతి ప్రణాళి కలో భాగంగా గ్రామీణ మహిళల స్వయం సహాక సంఘాల సభ్యులను భాగస్వామ్యలను చేస్తూ.. సోమవారం వికారాబాద్, మధిర ప్రాంతాల్లోని మహిళా సమైక్య సభ్యులకు మంజూరైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ప్రభుత్వం ప్రారంభిం చింది, మొత్తం 1,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్ మహిళా సంఘాలకు కేటాయిం చగా,తొలి దశలో 6 మెగావాట్ల ప్లాంట్లలో విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభం కానుంది. మహిళా సంఘాల సభ్యులే ఈ ప్లాంట్లను నిర్వహిస్తూ విద్యుత్ ను విక్రయించడం ద్వారా స్థిరమైన ఆదా యం పొందనున్నారు.



# కార్పొరేషన్ చైర్మన్ లతో ముఖ్యమంత్రి సమావేశం





## కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను అందలమెక్కిస్తుంది

## అన్ని వర్గాల కు కాంగ్రెస్ పార్టీతోనే సముచిత న్యాయం

**దేవరకొండ నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ క్రిస్టియన్ వర్గాలను అందలమెక్కించడంతోపాటు సముచితమైనటువంటి స్థానాలు కల్పించడంలో ముందు వరుసలో ఉంటుందని అందుకు ఉదాహరణ నేడు వివిధ కులాల అభివృద్ధి చైర్మన్ వైస్ చైర్మన్ ల నియామకం చేసి చూయించిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి పార్టీ ప్రభుత్వం గుర్తించిందని గత ప్రభుత్వాలు కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయకుండా కులాలను చిన్నచూపు చూసిందని తెలిపారు. ప్రభుత్వం మీకు కీలకమైన బాధ్యత అప్పచెప్పిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తెస్తూ, ఆయా వర్గాల ప్రజలని సమస్యలు పరిష్కారం చేయాలని సూచించారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకున్న వాళ్లకు భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన స్థాయిలో అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, వైస్ చైర్మన్ లు అధికారులు పాల్గొన్నారు.

# మహిళా శ్రీ శక్తి భవనాన్ని శంకుస్థాపన చేసిన గ్రామసర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ

## మహిళా సాధికారతే ప్రభుత్వం లక్ష్యం. పంచాయతీ రాజ్ డీ.ఈ.ఈ. వెంకట శ్రీహర్ష, సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 25**

మునగాల:మహిళ సాధికారితే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీ రాజ్ అధికారి డీఈఈ వెంకట శ్రీహర్ష అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో పది లక్షల రూపాయలతో వ్యయంతో ఉపాధిహామీ పథకం నిధుల ద్వారా మంజూరైన మహిళా స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులకు పంచాయతీ రాజ్ డీఈఈ వెంకట శ్రీహర్ష, సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగామాట్లాడుతూ,మహిళసంఘాల బలోపేతానికి ఈభవనాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. మహిళలుఅభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో ఆర్థిక అసమానతలు,తగ్గుతాయన్నారు. మహళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందనిపేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, మండల పంచాయతీ రాజ్ ఎ.ఈ. వంసత,ఎపిఎం కరుణాకర్,సిసిలు సాంబయ్య, లక్ష్మి,ఉపసర్పంచ్ వట్యావుల సైదులు, వార్డు సభ్యులు మళోత్ లక్ష్మి,లాలమ్మ, ,శైలజ,లింగమ్మ, సుమన్, ఉషా, ఒక్కటో సంఘబంధం అధ్యక్షురాలు స్వాతి,రెండో సంఘబంధం అధ్యక్షురాలు కొల పద్మ, మహిళా సంఘాల సభ్యులు జిల్లేపల్లి సైదమ్మ, స్రవంతి,రమణ,విజయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్యా నాయక్, వెంకటేశ్వర్లు, లక్ష్మి నారాయణ, సోమపంగు గోపి, ప్రసాద్, పుల్లయ్య,కొల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ముందుల సామేలు

**మద్దిరాల నీలగిరి వార్త మే 26**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలకు చెందిన మేడుదుల ఏక స్వామి రోడ్డు ప్రమాదంలో మరణించగా సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మృతుని కుటుంబాన్ని సందర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ యాకస్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఏకస్వామి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు మరియు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ జిల్లా కార్యదర్శి చామకూరి శ్రీనివాస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు మార్త కృష్ణమూర్తి పిఎసిఎస్ డైరెక్టర్ మట్టిపల్లి లింగయ్య మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ దండెశీపల్లి ఉమేష్ జక్కి కోటేష్ కుటుంబ సభ్యులు అనిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత నిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు10 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే మహిళా సంఘాలకు సంబంధించిన వివో బిల్డింగు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మహిళల కొరకు అనేక పథకాలు చేపడుతుందని మహిళా సంఘాలకు బస్సులు కేటాయించడం,పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సమావేశాల నిర్వహణ కోసం వివో బిల్డింగుల నిర్మాణాల కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, పిఆర్ ఏఇ లావణ్య, ఏపిఎం దుర్గాప్రసాద్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా మనీషా ప్రదీప్, నాగారపు సరస్వతి రాము,బాణాల సతీష్ కుమార్,గుండు మహేందర్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, పందిరి వెంకటరెడ్డి, షేక్ మౌలానా, శ్రీరాముల శ్రీనివాస్, బొల్ల సీతారామరెడ్డి,గుండు పాపయ్య,సీసీ శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, మండల సమైక్య సభ్యులు రేఖాలత,షేక్ రజియా, అకౌంటెంట్ జ్యోతి,వివోలు నోసిన లావణ్య,కన్నెబోయిన ఉమారాణి,పంచాయతీ సిబ్బంది నాగరాజు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆడబిడ్డలకు అండగా ఉండడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించి బాసటగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజురు అయిన 200 మంది గాను 80లక్షల 48 వేల 500 రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ కింద17 కోట్ల రూపాయలు మంజూరు. ఎల్ఓసి కింద 09 కోట్ల రూపాయలు సైతం అందించామని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి ఒక గొప్ప ఆధారంగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలవడం కోసం ప్రభుత్వం కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పడే వివాహ ఖర్చు భారాన్ని తగ్గించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు తమ కుటుంబాలను సంతోషంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,ప్రజా ప్రతినిధులు,మండల పార్టీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కౌన్సిలర్లు, సర్పంచులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# కిశోర్ బాలికలకు, మరియు మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వపథకాలపై అవగాహనసదస్సు

## ప్రతిఒక్కరూప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి" "గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 25**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో మహిళా సంఘాల నుండి ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు ఈకార్యక్రమానికి గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి ముఖ్యఅతిథిగాహాజరై మాట్లాడుతూ,మహిళా సంఘాలలో ప్రతి ఒక్కరూ అభివృద్ధిచెందాలని ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ప్రభుత్వం నుండి ఎటువంటి స్కీమ్స్ పథకాలుఉన్నాయో, వాటినిఎలాఉపయోగించుకోవాలో ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని,ఈసందర్భంగావారు కోరారు,ఈకార్యక్రమంలో హై స్కూల్ అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ పనస లక్ష్మి, పాతకోట్ల సరిత, సోమపంగు సునీత, ఈ.బి.కే. లు, కుంభజడ పద్మ, పనస లక్ష్మయ్య, ఆశా వర్కర్లు కందుకూరి మరియమ్మ, దొంతగాని నాగమణి, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్లు ప్రతి ఒక్కరు హెల్త్ కార్డు తీసుకోవాలి

**దేవరకొండ నీలగిరి వార్త**


హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన పి పి ఐ ఎన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్స్ హెల్త్ కార్డును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ కొని యడారు రాష్ట్ర ఫోటోగ్రాఫర్లకు ఫోటో టెక్ అభిమన్య ఎడిట్ పాయింట్ రమేష్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి లో ఏర్పాటుచేసిన ఫోటోగ్రాఫర్స్ హెల్త్ కార్డు కార్యక్రమానికి నల్గొండ జిల్లా నలుమూలల నుండి మరియు దేవరకొండ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు వెళ్లడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా డాక్టర్ జయప్రకాష్ నారాయణ పల్లె రవి వి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు రాష్ట్రంలో ఉన్న ఫోటోగ్రాఫర్ లందరికీ హెల్త కార్డు ఏర్పాటు చేసినందుకు పి పి ఐ ఎన్ టీముని అభినందించారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీమన్నారాణ అధ్యక్షులు పసుపులేటి కృష్ణ కార్యదర్శి మోహన్ రెడ్డి కోశాధికారి భాస్కర్ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యదర్శి జయరాములు దేవరకొండ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నీల సంజీవ్ కుమార్ సత్యం సుమన్ నరేష్ నాగరాజు కలీం రమేష్ తదితరులు పాల్గొన్నారు




# బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

## దీర్ఘకాలిక అనారోగ్యంతో మనస్తాపం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



మల్యాల గ్రామ శివారులో ఘటన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కట్కూరి లచ్చవ్వ (72) అనే వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. లచ్చవ్వ గత ఆరు నెలలుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈ క్రమంలో కరీంనగర్‌లోని అక్షయ హాస్పిటల్‌లో డయాలసిస్ చికిత్స పొందుతోంది. దీర్ఘకాలిక అనారోగ్యం తగ్గకపోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురైన ఆమె.. సోమవారం గ్రామ శివారులో ఉన్న మల్లారపు నారాయణకు చెందిన వ్యవసాయ బావిలో దూకి ప్రాణాలు తీసుకుంది. సమాచారం అందుకున్న చందుర్తి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు.

## యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రఘునాథ్ యాదవ్.. అభినందనలు తెలిపిన సి ఎం రేవంత్ రెడ్డి..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణ రాష్ట్ర యాదవ కో–ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీ.ఎం రేవంత్ రెడ్డి రఘునాథ్ యాదవ్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలపడమే కాకుండా, యాదవ సమాజ సమగ్ర అభివృద్ధికి, సంక్షేమానికి భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై అమూల్యమైన సలహాలు, దిశానిర్దేశం చేశారు. యాదవ సోదరుల అభ్యున్నతి కోసం నా వంతుగా అంకితభావంతో పని చేస్తానని, అలాగే కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కూడా చిత్త శుద్ధితో పని చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హామీ ఇవ్వడం జరిగింది. నాపై నమ్మకం ఉంచి ఇంతటి బృహత్తర బాధ్యతను అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



# మియాపూర్‌లో ఘనంగా ఈ పి ఎల్ సీజన్ 3 ప్రారంభోత్సవం..






### ముఖ్య అతిథులుగా జగదీశ్వర్ గౌడ్,యలమంచి ఉదయ్ కిరణ్..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్‌లోని నీలిమా గ్రీన్స్ వేదికగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్ -- 3 ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా, క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబించేలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ ,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరై ట ో ం ్ ూ ె ు ం ట ్ న ు ప్రారంభించారు. యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ఈపి ఎల్ టోర్నమెంట్ ఇప్పటికే స్థానిక యువ క్రికెటర్లకు ప్రతిష్టాత్మక వేదికగా నిలిచింది.

ఈ సీజన్‌లో ప్రత్యేక ఆకర్షణగా ఐపీఎల్ తరహాలో నిర్వహించిన ప్లేయర్స్ ఆక్షన్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఆటగాళ్ల ప్రతిభ ఆధారంగా ఏ ఏప, బి విభాగాలుగా వర్గీకరించి నాలుగు జట్లలో ఎంపిక చేయడం ద్వారా ప్రొఫెషనల్ లీగ్ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వినూత్న విధానం యువ ఆటగాళ్లలో అపార ఉత్సాహం, పోటీతత్వాన్ని పెంపొందించింది.

ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు పోరాటస్ఫూర్తిని పెంపొందిస్తాయి. యువ క్రికెటర్లకు ఇలాంటి అద్భుతమైన వేదికను అందిస్తున్న సి వో ఈ సి అకాడమీ నిర్వాహకులు అభినందనీయులు. సమాజ సేవతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ సేవలు యువతకు స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. అలాగే అకాడమీ వ్యవస్థాపకులు మనస్ ముట్టవరపు , కోచ్‌లు దివాకర్ , విష్ణు లు యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు చేస్తున్న కృషిని ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రావిపాటి కోటేశ్వరరావు, రావిపాటి వెంకటేశ్వరరావు, అశోక్, అమర్‌నాథ్, రామ్‌చందర్ గౌడ్, రవి, శ్రీకాంత్, వాసు, దినేష్, గిరి, గురువులు, రాకేష్, శరత్, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్, నాగసాయి, రత్నాచారి, సాయి నిఖిల్, రాజేష్, వినోద్, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి భూమి పూజ చేసిన లింగంపల్లి గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం.**

నవాబు పేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో డ్వాక్రా మహిళా భవనానికి భూమి పూజ చేసిన లింగంపల్లి గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్ ఆయన మాట్లాడుతూ మహిళలకు అందుబాటులో సంక్షేమ పథకాలు తీసుకురావడంలో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గ్రామంలో డ్వాక్రా మహిళ భవనాన్ని త్వరగా పూర్తిచేసి మహిళకు అందుబాటులో ఉంచేందుకు పనిచేస్తామని తెలిపారు. మునుముందు గ్రామ అభివృద్ధికి మంచి మంచి సంక్షేమ పథకాలు తీసుకురావడానికి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య కృషి తో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఓ విజయ్ కుమార్. ఉప సర్పంచ్ ప్రవీణ కుమార్, వార్డు మెంబర్లు. గౌతమి శంకర్ గౌడ్. తలారి పాండురంగం. గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి. డ్వాక్రా మహిళ అధ్యక్షురాలు లలిత. కండ్లపల్లి పాండు గోవింద్ రెడ్డి. బిక్షపతి. ఎం.కృష్ణ. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు (డబుల్ బెడ్ రూమ్) వెంటనే కేటాయించాలి

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

### సిపిఎం గాజులరామారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయం ముందు ధర్నా

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ వెంటనే కేటాయించాలని కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ గాజులరామారం డివిజన్ కార్యదర్శి ఎం డి జాకీర్ మాట్లాడుతూ గాజులరామారం సర్కిల్ పరిధిలో వివిధ బస్తీలలో పేదలు ఉండటానికి ఇల్లు లేక గత 10 సంవత్సరాలనుండి. రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్దానాల మేరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మీ సేవలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకోగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలు సందర్భంగా దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని అయినా గత 9 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం. ఇప్పుడున్న రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదల నుండి వేల సంఖ్యలో దరఖాస్తులు తీసుకోనీ వందల సంఖ్యలో మంజూరు చేస్తున్నారని ఇది ఏ మాత్రం సమంజసం కాదని అన్నారు. ఇప్పుడు ఉన్న.కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు ఇస్తామని ప్రకటనల ద్వారా చెబుతున్నారని. అవి ఎలాంటి అవకతవకలు జరగకుండా. నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను ఇల్లు లేని పేదలతో ఆక్రమిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య రావుల స్వాతి. ఆర్ లక్ష్మి. బురాన్. ముక్తార్. కృష్ణ గోపి తదితరులు పాల్గొన్నారు.





## మజ్జిగ తాగండి... ఆరోగ్యంగా ఉండండి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

130 – సుభాష్ నగర్ జీడిమెట్ల బస్ డిపో వద్ద బిఆర్ఎస్ నాయకులు కోలా శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాదాచారులకు మజ్జిగ పంపిణీ చేయడం అనేది మాధవ సేవతో సమానమని అన్నారు. మజ్జిగ తాగి అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, గుబ్బల లక్ష్మీ నారాయణ, కట్ట సుందర్ బాబు, కట్ట సుకుమార్, ప్రేమ్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రైతు గోస బిజెపి భరోసా యాత్రలో పాల్గొన్న

### బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు సారథ్యంలో నిర్వహిస్తున్న "రైతు గోస బీజేపీ భరోసా యాత్ర"లో భాగంగా వికారాబాద్ జిల్లాలోని కుల్కచెర్ల మార్కెట్ యార్డును బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులతో కలిసి వరి రైతుల ధాన్యాలను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో, రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్,వికారాబాద్ జిల్లా బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షులు "డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి" గారి నాయకత్వంలో జిల్లా బీజేపీ నాయకులతో కలిసి అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్‌తో యాత్రలో పాల్గొన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో యాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతరం గజ్వేల్ మార్కెట్ యార్డులో రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు కనీస మద్దతు ధర, ధాన్యం కొనుగోలు, తేమ శాతం పేరుతో జరుగుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.


రైతుల పక్షాన బిజెపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.


## పాత కమ్యూనిటీ హాల్,ను తొలగించి ఆ స్థలములో నూతన ఎస్సీ కమిటీ హాల్ భవనం నిర్మించాలని" డి.పి.ఓ.కు వినతి పత్రం అందజేసిన"ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 25**

మునగాల: మండల పరిధిలోని బరాకత్‌గూడెం గ్రామంలోని ఎస్సీ మాదిగల పాత స్థలంలో ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకున్న కమ్యూనిటీ హాల్ భవనాన్ని తొలగించి, అదే స్థలంలో నూతన కమ్యూనిటీ హాల్‌ను +o1 విధానంలో నిర్మించాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో డి.పి.ఓ,కి వినతిపత్రంఅందజేశారు.ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ,మాట్లాడుతూ,గ్రామంలోని మాదిగ సామాజిక వర్గ ప్రజలకు సమావేశాలు,సామాజిక కార్యక్రమాలునిర్వహించుకునేందుకు అనువైన కమ్యూనిటీ హాల్ అత్యవసరమని తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారిందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే పాత భవనాన్ని డీ-ప్లాంటేషన్ చేసి ఆధునిక సదుపాయాలతో కొత్త భవనాన్ని నిర్మించాలనికోరారు.ఈకార్యక్రమంలో మాజీవార్డు సభ్యుడు నూకపంగు రాంబాబు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.







# "మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలి"

"మహిళలు రాజకీయంగా" ఆర్థికంగా" సామాజికంగా" ముందుండాలి"

"సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 25**

మునగాల:మండలపరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీ పరిధిలో,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల పాటు జరిగే ప్రజాపాలన బి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో బాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచన మేరకు మహిళ వారోత్సవాల కార్యక్రమం సందర్భంగా మహిళల కోసం నిర్మిస్తున్న స్వయం శక్తి భవనం. స్లాబ్. పూర్తయిన సందర్భంగా. ఆభవనం వద్ద మామిడి తోరణాలతో,పూలఅలంకరణలతోఅరటి మరియు కొబ్బరి మట్టలతో.అలంకరించి. ఏర్పాటుచేసినకార్యక్రమంలో గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ,పాల్గొని మాట్లాడుతూ,కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళల కోసం ప్రత్యేకంగా. 10 లక్షల రూపాయల వ్యయంతో. నిర్మిస్తున్న భవనం స్లాబ్ కార్యక్రమం పూర్తిచేసుకుని త్వరలో మహిళలకు అందుబాటులో రానుందని. అలాగే మహిళలు రాజకీయంగా ఆర్థికంగాసామాజికంగా. ముందుకు వెళ్లడం కోసం. ప్రభుత్వాలు ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టిందని.అలాగే వారుఅన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని. స్వయం ఉపాధితో గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం.ఇప్పటికే వారికి.సమభావన సంఘాల లో సభ్యులుగా ఉన్నవారికి.అధికమొత్తంలో. రుణాలు ఇస్తున్నారని అలాగే వారికి.స్వయం ఉపాధికోసం ముద్ర లోన్లు మరియుఇతరత్రా లోన్లు ఇవ్వడమే కాకుండా ఉమ్మడిగా వారికి అనేక రకాలుగా ఆర్థికంగా,రాజకీయంగా,వ్యాపార పరంగా,అభివృద్ధి చెందేందుకు. అన్నిరకాల సహాయ సహకారాలు



అందిస్తున్నారని ఈఅవకాశాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు, ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, వార్డ్ సభ్యులు షేక్ అజీజ్ మియా, వీరబోయిన నరేష్, రేవూరి కళ్యాణి బాబు, మీసాల బిక్షం, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు. వీవోఏ నవీనా,నమబావననంఘం మహిళలు,గ్రామపెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## "కలకోవ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో ప్రధమ"ద్వితీయ"తృతీయ స్థానాల్లోవిజయం సాధించిన విద్యార్థులకు"

### -అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 25**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో కలకోవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో విజయం సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన, విద్యార్థులకు ఆదివారం రాత్రి విద్యార్థులు, కళ్యాణం అరవింద్, కుంభజడ గాయత్రి, ఎస్ ప్రదీప్, పి గణేష్,లను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్సై చిర్ర గోపరాజు, సహకారంతో విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ హాజరై వారు మాట్లాడుతూ, పదవ తరగతి ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి,ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత స్థానాలకు అవరోదించాలని, మీ తల్లిదండ్రుల కలలను, సాకారం చేయాలని,ఆశయాలను నెరవేర్చాలని కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని విద్యార్థులనుసూచించారు,ఈకార్యక్రమంలో స్వేరో కోదాడ నియోజకవర్గకార్యదర్శి గద్దల మోహన్ కుమార్, అశోక్ అంబేద్కర్ యువజనసంఘం సభ్యులు చిర్రా గౌతం,మునగలేటి వెంకన్న, పవన్, చెవుల సమీన్,



## ఘనంగా మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం

# జన్మదిన వేడుకలు

### జన్మదిన సందర్భంగా కానుకగా ఫ్యాన్లు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు పున్న కిషోర్

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 25:**

మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం జన్మదినోత్సవ సందర్భంగా సోమవారం గట్టుపల్ మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఆయనను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చాలను ?అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు ప్రజా క్షేమమే లక్ష్యంగా వారు చేసిన సేవలను కొనియాడారు.?రానున్న రోజుల్లో ఉన్నత పదవులను చేపట్టి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం పద్మశాలి యూత్ ప్రెసిడెంట్ పున్న కిషోర్ కానుకగా పేదలకు సీలింగ్ ఫ్యాన్ లను అందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, తోటకూరి శంకర్, మాజీ ఎంపీటీసీ గొరిగె సత్తయ్య,వార్డు సభ్యులు కర్నాటి వెంకటేశం,చిలుకూరి ఆంజయ్య,పున్న ఆనంద్, నారని జగన్, పోరెడ్డి ముత్తరెడ్డి,తీరందాసు ఆనంద్,గంజి కృష్ణయ్య, దుబ్బాక మల్లేశం,బొల్లెపల్లి వెంకటేశం,ఫిశికె రాంబాబు,కర్నాటి అబ్బయ్య,పగిల్ల హనుమంత్, పగిళ్ల సైదులు,చేరుపల్లి నగేష్,నెలశీటి వెంకటేష్, చిలువేరు అయోధ్య,రవ్వ నవీన్,గంజి గణేష్,కుకూడల వినోద్, కమ్మం చంద్రయ్య,దోర్నాల బాలకృష్ణ, మాధగాని సందీప్,మండల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రణాళిక బద్ధంగా నాలాల అభివృద్ధితో ముంపు రహిత ప్రాంతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 130 - సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని గంపల బస్తీలో పర్యటించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ నిర్మాణంలో ఉన్న నాలా పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలాల నిర్మాణం ద్వారా వర్షాకాలంలో ముంపు తీవ్రతను తగ్గించడంతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికే నాలాల అభివృద్ధి దాదాపు నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో పూర్తయిందని, గత పన్నెండేళ్ల కాలంలో ప్రణాళిక బద్ధంగా నాలాలను అభివృద్ధి పరిచామని అన్నారు. పూర్తిస్థాయి నాలాల అభివృద్ధి ద్వారా "జీరో - ముంపు రహిత ప్రాంతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు.నాలా నిర్మాణ పనులలో పర్యవేక్షణ, పనుల్లో అలసత్వం తీరుపై అధికారులపై ఎమ్మెల్యే గారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విస్తరణ పనులతో పాటు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లావణ్య, ఇంజనీరింగ్ ఎస్.ఈ సక్కు భాయ్, వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీ నారాయణ, అడప శేషు, దుర్గా రావు, రంగా, వెంకట్ రెడ్డి, రఘు శంకర్, ప్రసాద్, మణికంఠ, నదీమ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.





## వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మృతురాలు గూర్చి సమాచారం తెలిసిన వారు వేములవాడ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరు.






రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్ స్టాండ్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మృతురాలి వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని అంచనా. ప్రాథమిక విచారణలో ఎండ తీవ్రత (ాబఅ ౯తీశీనివ) కారణంగా మృతి చెందిన అవకాశం ఉన్నట్లు భావిస్తున్నాము.మృతురాలు గూర్చి ఎవరైనా సమాచారం తెలిసిన వారు వెంటనే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరు. మృతురాలి వివరాలు, ఫోటోలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు మరియు మీడియాకు పంపించబడినవి సంప్రదించవలసిన వారు:ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్-8712656413 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు

## హెచ్ఎంసి డ్యాన్స్ స్టూడియో లో కొనసాగుతున్న సమ్మర్ డాన్స్ శిక్షణ

**దేవరకొండ నీలగిరి వార్త**

చిన్నారులలో కళలను కళా నైపుణ్యాలను వెలికితీయడంతోపాటు వేసవి డ్యాన్స్ క్యాంపులు ఎంతో దోహదం చేస్తాయని దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి అన్నారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ డ్యాన్స్ సమ్మర్ క్యాంపు చిన్నారులలో ఎంతో ఉత్సాహాన్ని నింపింది అని తెలిపారు. తల్లిదండ్రులు సైతం నృత్యాలను చూసి ప్రోత్సహించడం మంచి శుభ పరిణామం తెలిపారు. ఈ సందర్భంగా కొండల్ మాస్టర్ను సీఐ వెంకట్ రెడ్డి అభినందించారు. వేసవికాలంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు శు భాకాంక్షలు తెలిపారు



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### ప్రధానోపాధ్యాయులు బన్నాజీ

రాజన్న సిరిసిల్ల జిల్లా పిఎంశ్రీ జెడ్పి హెచ్ఎస్ గర్ల్స్ వేములవాడ పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బన్నాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు.
విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని, అందుకోసం చదువుతో పాటు ఆటలు, యోగ వ్యాయామం, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని సూచించారు. వేసవి కాలంలో విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కర్రసాము, నాంచాక్, యోగా మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఏపీసి చైర్‌పర్సన్ అఖిల, ఉపాధ్యాయులు బోజ్జ కృష్ణ, మ్యాదారం హరికృష్ణ, బాలరాజు, యాదగిరి, సరిత, ఇన్‌స్ట్రక్టర్లు సుధారాణి, దివ్య, సాయి సుమ మరియు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు






## అనుపురం అంగన్వాడి కేంద్రంలలో న్యూట్రీషన్ పై అవగాహన కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంగా మహిళ వారోత్సవాలు

ముఖ్య అతిథిగా సర్పంచ్ ఉప సర్పంచ్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం అంగన్వాడి కేంద్రంలలో సిడిపిఓ సౌందర్య సూపర్వైజర్ శశికిరణ్మయి ఆదేశాల మేరకు న్యూట్రీషన్ పై అవగాహన కల్పించడం పై సర్పంచ్ శేర్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడి టీచర్లు కే. ఉజ్వల టీ. విమల అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక మైన ఆహారం లభిస్తుందని బాలింతలకు గర్భిణీలకు పాలు గుడ్లు బాలఅమృతం అందిస్తున్నామని న్యూట్రిషన్ పై అవగాహన కల్పిస్తున్నామని ఆకుకూరలు విటమిన్ సంబంధించిన పప్పులు బాలంతలు గర్భిణీ స్త్రీలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విమల ఉజ్వల అనుపురం ఉపసర్పంచ్ వనపట్ల ప్రభాకర్ రెడ్డి వార్డ్ సభ్యులు చిట్ల మహేష్ గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.







## భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కేసీఆర్ మనువడు హిమాన్షు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

స్నేహితులతో కలిసి భీమన్నకు కోడె మొక్కు చెల్లించుకున్న కేటీఆర్ తనయుడు...

స్వామివారి ప్రసాదాన్ని అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనవడు హిమాన్షు వారి స్నేహితులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి కోడె మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేయగా ఆలయ ఈఓ స్వామివారి ప్రసాదాన్ని అందించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడుతోట ఆగయ్య సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి నిమ్మశెట్టి విజయ్ వాసాల శ్రీనివాస్ గోస్కుల రవి గూడూరి మధు రాఘవరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోలి మహేశ్ రాంచందర్ కనకయ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.







## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు రూ. 26,000 కనీస వేతనం ఇవ్వాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చలో హైదరాబాద్' డీఎంఈ కార్యాలయం ధర్నాకు తరలివెళ్లిన సిరిసిల్ల కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో రాత్రింబవళ్లు శ్రమిస్తూ సేవలందిస్తున్న సానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ముశం రమేష్ మండిపడ్డారు. హాస్పిటల్ కార్మికులకు నెలకు రూ. 26,000 కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని డీఎంఈ (ణఱతీవషశ్‌ీతీ శీట వీవసఱషఌశ్రీ జుసబషఫ్‌ఱశీఅ) కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయు నేత ముశం రమేష్ మాట్లాడుతూ... కరోనా వంటి మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి, రోగుల ప్రాణాలు కాపాడేందుకు సానిటేషన్, సెక్యూరిటీ కార్మికులు అహర్నిశలు సేవలు అందించారని గుర్తుచేశారు. అప్పట్లో 'కరోనా వారియర్స్' అంటూ పొగిడిన ప్రభుత్వం, ఇప్పుడు వారి బతుకులను రోడ్డున పడేసి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని ఎన్నో రోజుల నుండి పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
ఒకపక్క ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుంటే, మరోపక్క కాంట్రాక్టర్ల దోపిడీ పరాకాష్టకు చేరిందని రమేష్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు కార్మికుల జీతాల నుండి పి.ఎఫ్ డబ్బులను కట్ చేస్తున్నప్పటికీ, వాటిని సక్రమంగా వారి ఖాతాల్లో జమ చేయకుండా పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. ఈ అక్రమాలు, దోపిడీల గురించి ప్రభుత్వానికి మరియు సంబంధిత అధికారులకు పూర్తి సమాచారం ఉన్నప్పటికీ, సదరు కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి స్పందించకుంటే, రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రుల స్తంభన దిశగా "నిరవధిక సమ్మె"కు వెళ్తామని ప్రభుత్వాన్ని మరియు వైద్యారోగ్య శాఖను హెచ్చరించారు. సిరిసిల్ల నుండి తరలివెళ్లిన ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయు నాయకులతో పాటు కార్మిక ప్రతినిధులు శ్రీరాం సదానందం, గోడిశాల తిరుపతి, ఎర్ర రమేష్, తడగొండ విజయ్ కుమార్, పండుగ వెంకటేష్, మచ్చ కాళిదాస్ మరియు పెద్ద సంఖ్యలో సానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు..




## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా వారోత్సవాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జీందం కళా చక్రపాణి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా వారోత్సవాలను జిల్లా లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార అవగాహన కార్యక్రమం మరియు ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అంబేద్కర్ నగర్ పిహెచ్సి లో నిర్వహించిన ప్రోగ్రామ్ కి జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీ రాజం హాజరు అవడం జరిగింది . అలాగే ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జీందం కళా, మరియు డిఎంహెచ్ఓ రజిత, ఏఓ మెప్మా మిర్జాపసాహత్ అలీ బేగ్ సిడిపిఓ ఉమారాణి, సౌందర్య, సుచరిత, డి హబ్ కో ఆర్డినేటర్ రోజా, సఖి అడ్మిన్ మమత, సూపర్వైజర్ గర్భిణీ లు, బాలింతలు, పిల్లల తల్లి దండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఏఎన్ఎం ఆశ, తదితరులు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ లో స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్ ఆధారిత ఆహారపదార్థాలు, అంగన్వాడీ కేంద్రం లో పోషకాహార వంటకాల తయారీ ,మరియు పిల్లల తల్లి దండ్రులతో వంటల పోటీలు నిర్వహించి పోషకాహార వంటకాల ప్రదర్శన చేయడం జరిగింది. గర్భిణులకు గర్భధారణ సమయం లో తీసుకోవాల్సిన పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం మరియు జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఆరోగ్య శాఖ సమన్వయం తో గర్భిణీ స్త్రీలకు ~చీజ చెకప్ మరియు ఎనీమియా పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా చివరికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై కమ్యూనిటీ న్యూట్రిషన్ ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది.






## కోడిముంజ అంగన్వాడి కేంద్రంలో పోషకాహారల పై అవగాహన కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంగా మహిళ వారోత్సవాలు

ముఖ్య అతిథిగా సర్పంచ్ ఉప సర్పంచ్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని కోడిముంజ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ సౌందర్య సూపర్వైజర్ శశికిరణ్మయి ఆదేశాల మేరకు న్యూట్రీషన్ పై అవగాహన కల్పించడం పై సర్పంచ్ రాజు కుమార్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ వంకాయల లక్ష్మి అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక మైన ఆహారం లభిస్తుందని బాలింతలకు గర్భిణీలకు పాలు గుడ్లు బాలఅమృతం అందిస్తున్నామని న్యూట్రిషన్ పై అవగాహన కల్పిస్తున్నామని ఆకుకూరలు విటమిన్ సంబంధించిన పప్పులు బాలంతలు గర్భిణీ స్త్రీలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మి ఉపసర్పంచ్ నాగరాజు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరి గా హాజరు కావాలని





## ప్రజావాణి కార్యక్రమంలో 189 దరఖాస్తులు వచ్చాయి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.**

సోమవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన "ప్రజావాణి" కార్యక్రమంలో అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.ప్రజావాణి ద్వార వచ్చిన దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు విన్నవిస్తూ దరఖాస్తు లు సమర్పించా రని కలెక్టర్ తెలిపారు.
ఆర్ డి ఓ తహసిల్దార్ ల పరిదిలో స్వీకరించిన దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని , ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాశించారు.ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, ఆసరా పెన్షన్లు , రేషన్ కార్డులు, గృహనిర్మాణము, వ్యవసాయం, ఉపాధి, జిల్లా పంచాయతి, భూ సర్వే, వివిధ అంశాలపై వచ్చిన దరఖాస్తు లపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా 189 దరఖాస్తులు వచ్చాయని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంకటాచారి,అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ . జడ్ పి సి ఇ ఓ సుధీర్, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్. ముఖ్యమంత్రి సహాయకు చెక్కుల పంపిణీ చేసిన

**21 మంది లబ్ధిదారులకు 8 లక్షల 42 వేల విలువగల చెక్కులు పంపిణీ**

**చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి చెక్కులను చేవెళ్ల శాసనసభ్యులు కాళే యాదయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం పేదలవరం అని తెలిపారు వేలాదిమంది పేద మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం ద్వారా ఆర్థిక చేయటం అందించడం జరుగుతుందని తెలిపారు నియోజకవర్గంలోని వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రావు గారి వెంకట్ రెడ్డి. మాజీ మండల అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి, రంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా సింగ్, కేశవ పల్లి గ్రామ నాయకులు. మబ్బు మాణిక్యం. వడ్ల రాములు. తదితరులు పాల్గొన్నారు.







# ఆర్క తల గ్రామంలో టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన





## రూబెన్ కట్ చేసి సెంటర్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్. గంజాయి రేణుక రాముడు

## కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు. మాజీ.పి ఎస్ ఎస్ చైర్మన్ పోలీస్ రామిరెడ్డి


**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని అ ర్కతల గ్రామంలో మహిళలకు ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్ టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామంలో ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ 30 రోజులపాటు జరిగే ట్రైనింగ్ సెంటర్ ను గ్రామ ఆడపడుచులు సద్వినియోగం చేసుకోవాలని. మహిళలు క్రమశిక్షణతో టైలరింగ్ ను నేర్చుకొని ఉపాధి కల్పించుకున్న విధంగా ముందుకు సాగాలని గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు తెలిపారు. ఏపీఎం దేవయ్య మాట్లాడుతూ నవపేట్ మండలంలోని ఆర్కతల గ్రామంలో మహిళ సంఘాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ప్రతి ఒక్కరు సంఘాలలో నిధులను సద్వినియోగం చేసుకొని సరైన టైంలో చెల్లిస్తున్నారని అదేవిధంగా ఎస్బిఐ రిస్ట్ చిలుకూరు వారి సౌజన్యంతో ప్రారంభించిన టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామ మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు వచ్చిన ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పాటు నైపుణ్యంతో నేర్చుకోవాలన్నారు 30 రోజులు జరిగే ట్రైనింగ్ సెంటర్ ను ఉదయం సరైన టైమ్ కు వచ్చి సాయంత్రం వరకు కచ్చితంగా ట్రైనింగ్స్ సెంటర్లో ఉండి నేర్చుకొని ఉపాధి కల్పించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్. శివ లీల బాగయ్య. జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుధాకర్. ఏపీవో విజయ్ కుమార్. మహిళా సంఘం అధ్యక్షురాలు మమత. ఏపీ ఎం దేవయ్య. సీసీ శోభా. వీరితోపాటు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా అత్వెల్లి రవికాంత్ నియామకం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్ :**

భారత జాతీయ కార్మిక కాంగ్రెస్ ఐ ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమానికి మరింత బలం చేకూరే విధంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా అత్వెల్లి రవికాంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ . సంజీవ రెడ్డి గారి చేతుల మీదుగా రవికాంత్ నియామక పత్రాన్ని ఘనంగా అందుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి ఉపాధ్యక్షుడు, తెలంగాణ జలమండలి అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రవికాంత్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.అలాగే ఐఎన్టీయూసీ కార్యదర్శి చంద్రశేఖర్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగుల హక్కుల సాధనలో ఐఎన్టీయూసీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అత్వెల్లి రవికాంత్ గారి నాయకత్వంలో మేడ్చల్ జిల్లాలో కార్మిక ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు."కార్మికుల ఐక్యతే మా బలం -- కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం" అనే నినాదంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బి కిషోర్ రెడ్డి మరియు ఐ ఎన్ టి యూ సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# జిల్లా లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరి గా హాజరు కావాలని







## ప్రజావాణి కార్యక్రమంలో 189 దరఖాస్తులు వచ్చాయి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.

సోమవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన "ప్రజావాణి" కార్యక్రమంలో అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.ప్రజావాణి ద్వార వచ్చిన దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు విన్నవిస్తూ దరఖాస్తు లు సమర్పించా రని కలెక్టర్ తెలిపారు.ఆర్ డి ఓ తహసిల్దార్ ల పరిదిలో స్వీకరించిన దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని , ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాశించారు.ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, ఆసరా పెన్షన్లు , రేషన్ కార్డులు, గృహనిర్మాణము, వ్యవసాయం, ఉపాధి, జిల్లా పంచాయతి, భూ సర్వే, వివిధ అంశాలపై వచ్చిన దరఖాస్తు లపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా 189 దరఖాస్తులు వచ్చాయని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంకటాచారి,అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ . జడ్ పి సి ఇ ఓ సుధీర్, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అయ్యా కలెక్టర్ మా రోడ్డు సమస్యను వెంటనే తీర్చండి

## ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం ఆకుల సతీష్ ఆగ్రహం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ప్రగతి నగర్ సర్వే నెంబర్ 178లోని స్వామి వివేకానంద పార్క్ (ప్రగతి స్కూల్ పక్కన)లో అక్రమంగా నిర్మించిన రెండు గదులను తక్షణమే కూల్చివేయాలని, పార్కులో మౌలిక వసతులు కల్పించాలని, దెబ్బతిన్న స్విమ్మింగ్ పూల్‌ను మరమ్మతులు చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తెలిపారు.అదేవిధంగా, ప్రగతి నగర్ విష్ణు ప్రియ కాలనీలో ఉన్న 1500 గజాల పార్క్ స్థలం ప్రస్తుతం చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో ప్రజలు వెళ్లలేని పరిస్థితిలో ఉందని, వెంటనే పార్కును శుభ్రపరచి మౌలిక వసతులు కల్పించి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని కూడా ప్రజావాణిలో విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి ప్రస్తుతం అధికారులు లేని వాణిలా మారిపోయింది. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ముఖ్యంగా నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌కు ప్రజావాణి ఫిర్యాదులపై ఎలాంటి పట్టింపు లేకపోవడం బాధాకరం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల సమస్యలకు పరిష్కారం ఎలా లభిస్తుంది?" అని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పార్కుల ఆక్రమణలు తొలగించి, మౌలిక వసతులు అభివృద్ధి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, మాధవరావు, శ్రీనివాస్, అంకం సతీష్, పాండు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచంలోనే ఎత్తయిన మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డి ని సన్మానించిన భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామానికి చెందిన ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డి గారు ప్రపంచంలోనే ఎత్తయిన మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి స్వగ్రామమైన భౌరంపేట్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు మరియు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్పునూరి తులసిరెడ్డి ని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. గ్రామానికి, ప్రాంతానికి తులసిరెడ్డి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మిద్దెల యాదిరెడ్డి గారు, పల్పునూరి పద్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (చింటు) , పల్పునూరి విష్ణువర్ధన్ రెడ్డి పల్పునూరి బల్వంత్ రెడ్డి , గుర్రాల శ్రీకాంత్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం వేతనాలు పెంచిన్యాయం చేయాలి-

**తాండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ మహిళా కన్వీనర్ శకుంతల**


**తాండూరు, మే 25 నీలగిరి వార్త :**

ప్రభుత్వం వెంటనే వివో ఏ లకు వేతనాలు పెంచి న్యాయం చేయాలని తాండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ మహిళ కన్వీనర్ శకుంతల దేశ్పాండే డిమాండ్ చేశారు. సోమవారం తాండూరులోనీ వివోఏ లు చేపట్టిన ధర్నాకు తాండూర్ బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలికింది. తాండూరు మండల కార్యాలయంలో నియోజకవర్గం వివోఏలు చేపట్టిన 9వ రోజు ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు శకుంతల సంఘీభావం తెలుపుతూ వివోఎ లా కష్టానికి తగిన ప్రతిఫలం కల్పించాలని ఆమె ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదేవిధంగా 58 జీవోను సవరిస్తూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.5 వేల జీతాన్ని కల్పిస్తున్న



ప్రభుత్వం వెంటనే రూ 20వేల జీతం పెంచుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారికి హామీ ఇచ్చిన మంత్రి సీతక్క ఇప్పుడు కల్పించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి వారికి న్యాయం చేయాలని ఆమె సీతక్కను కోరారు. ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున వారికి మద్దతు తెలిపి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు శకుంతలతో పాటు ఐకెపి తాండూరు మండల వివోఏ అధ్యక్షురాలు దీప, యాలాల్ మండలం అధ్యక్షురాలు ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు హరీష్ కుమార్, పెద్దముల్ మండల అధ్యక్షురాలు భాగ్యమ్మ, బషీరాబాద్ అధ్యక్షులు నర్సింలు అలాగే వివిధ గ్రామాల వివోఏ లు పాల్గొన్నారు.






**ప్రజావాణిలో కలిసి వినతి పత్రం అందజేసిన**

**చిట్టి గిద్ద సర్పంచ్. పోతురాజు శ్రీధర్ రావు**

**చించల్పేట్ సర్పంచ్. గుడిసె అనసూయ రాములు**



**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని చిటిగిద్ద గ్రామం నుండి చించల్పేట్ మీదుగా పలు గ్రామాలకు వెళ్లే రోడ్డును మరమ్మతులు చేసి బాగు చేస్తే నా భూమిలో నుండి రోడ్డు వెయ్యకూడదని నాగరాజు అని రైతు అడ్డు తలిగి రోడ్డుకు ఇరువైపులా జెసిపితో కాలువలు తీయడం జరుగుతుందని వచ్చిపోయే రైతులకు ఇబ్బంది కలిగే విధంగా చేయడం జరుగుతుందని తెలియజేశారు దీని విషయమై జిల్లా కలెక్టర్ ని కలిసి ప్రజావాణిలో వినతిపత్రం అందజేయడం జరిగిందని చించల్పేట్ చిట్టి గిద్ద గ్రామ సర్పంచ్లు తెలియజేశారు. సర్పంచ్ శ్రీధర్ రావు మాట్లాడుతూ చిట్టి గిద్ద గ్రామం నుంచి గత 100 సంవత్సరాలుగా ఇదే రోడ్డుపై రైతులు తన పొలాలకు వెళుతున్నారని కనీసం 300 ఎకరాలకు సంబంధించి రైతుల భూములకు ఇదే దారి ఉందని తెలియజేశారు దీన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు రైతుల సాహసాకారాలతో రోడ్డును వేయడం జరుగుతుందని ఆ రోడ్డును అడ్డుకొని వివరంగా ఇబ్బందుల గురిచేస్తున్న వారిపై. చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు గత నెల రోజుల క్రితం మండల అధికారులు ఎంపీడీవో వచ్చి రోడ్డు సమస్యను చూసి వెళ్లారని అప్పుడు గ్రామ రైతులు 100 మంది సంతకాలతో ఎంపీడీవోకు వీలునామయడం జరిగిందని తెలియజేశారు ఈ రోడ్డు వేయడం వల్ల పలు గ్రామాలకు అంటే పాతూరు. అక్నాపూర్.అత్తాపూర్. పూలపల్లి గంగాడ. నారే గూడెం. అవసరమని చించల్పేట్ గ్రామ సర్పంచ్ గుడిసె అనసూయ రాములు తెలిపారు అదేవిధంగా దయచేసి వెంటనే రోడ్డు సమస్యను తీర్చే విధంగా మండలాధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని వీరితోపాటు గణపురం శ్రీనివాస్,గ్రామస్తులు పాల్గొని వినతిపత్రం అందజేశారని తెలిపారు.

## వనస్థలిపురంలో వైభవంగా 'కేంబ్రిడ్జ్ మాంటెస్సోరి ప్రీ స్కూల్' ప్రారంభోత్సవం

**వనస్థలిపురం నీలగిరి వార్త :**

చిన్నారుల సమగ్ర అభివృద్ధి, సృజనాత్మకత మరియు నాణ్యమైన విద్యా ప్రమాణాలే లక్ష్యంగా వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కేంబ్రిడ్జ్ మాంటెస్సోరి ప్రీ స్కూల్' ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ప్రముఖులు, విద్యావేత్తలు, తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, జిట్ట రాజశేఖర్ రెడ్డి మరియు రాగుల వెంకటేశ్వర రెడ్డి విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మౌనిక హరినాథ్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక ప్రపంచంలో చిన్నారులకు చిన్నతనం నుంచే బలమైన విద్యా పునాది వేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మాంటెస్సోరి మరియు కేంబ్రిడ్జ్ ఆధారిత ఆధునిక విద్యా విధానాల కలయికతో, పూర్తిగా కార్యాచరణ ఆధారిత పద్ధతిలో ఇక్కడ బోధన అందిస్తున్నట్లు తెలిపారు. కేవలం చదువే కాకుండా పిల్లల మానసిక వికాసానికి ఉపయోగపడే ప్రత్యేక మైండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. చిన్నారులకు ఎంతో అనుకూలమైన, పూర్తి సురక్షితమైన క్యాంపస్‌తో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సహాయక సిబ్బందిని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల పిల్లల కోసం ప్రత్యేక రవాణా సౌకర్యం కూడా అందుబాటులో ఉందని, ప్రస్తుతం పరిమిత సంఖ్యలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని స్పష్టం చేశారు. ఈ శుభ సందర్భంగా వనస్థలిపురం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాలను సందర్శించి, చిన్నారుల విద్యా ప్రయాణానికి తమ ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేశారు.




## పంట వ్యర్థాలను కాల్చొద్దు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

నేలకొండపల్లి మండలం లో పంట వ్యర్థాలను రైతులు కాల్చవద్దని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం, చెన్నారం గ్రామాలలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...వరి, మొక్కజొన్న కొయ్యలకు నిప్పు పెట్టటం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. పంట-వ్యర్థాలను కాల్చటం ద్వారా భూసారం దెబ్బతినటంతో పాటు, పర్యావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోకి దున్నుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ నిబంధనలు పాటించాలని। సూచించారు. రైతులు పంట మార్పిడి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రైతులకు 'అనుకూలంగా వానాకాలం ప్రణాలిక రూపొందించినట్లు తెలిపారు. రాయితీ పై విత్తనాలు, ఆధునిక పరికరాలను అందించేందుకు ప్రతిపాధనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం సర్పంచ్ దండా రంగయ్య, ఉప సర్పంచ్ రాసాల నవీన్, ఏఈవో లు దుర్గాభవాని, ధాత్రి, రైతు ప్రతినిధులు కె. వీరస్వామి, జటంగి వెంకటేశ్వర్లు, రామారావు తదితరులు పాల్గొన్నారు.




## దుకాణం లో అగ్నిప్రమాదం.

**కుక్కర్ పేలి షాపు దగ్ధం**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ దుకాణం పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో భూక్యా లక్ష్మి అనే మహిళ జొన్న రొట్టెలు, పండ్ల దుకాణం ను నిర్వహిస్తున్నారు. సోమవారం దుకాణంలో వంట వండుతుండుగా పప్పు కుక్కర్ పేలి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. షాపు దగ్ధమైంది. స్థానికులు మంటలను ఆర్పేందుకు నీటిని చల్లారు. కానీ మంటలు వడగాలులకు వేగంగా వ్యాపిస్తుండటంతో సాధ్యం కాలేదు. సమాచారం అందుకున్న స్థానిక ఫైరింజన్ సిబ్బంది ఘటనా స్థలం కు చేరుకుని మంటలను అదుపులోకి. తీసుకొచ్చారు. అప్పటికే దాదాపు రూ.50 వేల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలు వాపోయారు.




## ట్రస్మా వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా నియామకమైన. పంచకం నర్సయ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ట్రస్మా (వడుప్సా) వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన అరవింద పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పంచకం నర్సయ్య నియామకమయ్యారు. నగరంలోని హంటర్ రోడ్డులో గల జెఎస్ఎం పాఠశాలలో సోమవారం జరిగిన ట్రస్మా వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో పంచకం నర్సయ్య జిల్లా జాయింట్ సెక్రటరీగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పంచకం నర్సయ్య మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండి సంఘం అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే నాపై నమ్మకంతో నా నియామకానికి సహకరించిన ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగొమ్ముల రమేష్ రావు, జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జోన్ అధ్యక్షుడు సింగారపు రాజు, ప్రధాన కార్యదర్శి బాలవారి సుధీర్, కోశాధికారి అశోక్, రాష్ట్ర, జిల్లా, జోన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# నగరం నుండిడంప్ యార్డ్ తొలగించాలి.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరంలో కొన్ని సంవత్సరాలుగా డంప్ యార్డ్ తో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతూ సిపిఐ,సిపిఎం, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతలు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,గుడి కందుల సత్యం, జంగిలి ఐలందర్ యాదవ్, జిందం ప్రసాద్, కొక్కిరాల సత్య రావులి ప్రజావాణిలో(రాజు )రాజ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో డంప్ యార్డ్ పొగ వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని దీనిని పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని వారు విమర్శించారు.

అధికారంలోకి రాగానే డంప్ యార్డ్ సమస్య పరిష్కారిస్తామని చెప్పి ఎన్నికల్లో మాట ఇచ్చి ఇప్పుడు మాట మార్చడం సరైనది కాదన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో కోట్ల రూపాయలు డంప్ యార్డ్ పరిష్కారం కోసం నిధులు కేటాయించుకుని వృధా చేశారు తప్ప సమస్య పరిష్కరించలేదని ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం డశీపు యార్డ్ పరిశీలించి పరిష్కారిస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఒక కుప్ప కూడా తీసివేయలేని దుస్థితి నెలకొన్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని స్వయాన డంపు యార్డ్ కు తీసుకెళ్లి చూపించినా కానీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని ఆరోపించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప డంపింగ్ యార్డ్ సమస్య తీరడం లేదని వెంటనే డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో




పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. వినతి పత్రం కి స్పందించిన అధికారులు ఆరు నెలల్లో డంప్ యార్డును కరీంనగర్ నుండి తరలిస్తామని, విలీన గ్రామాల నుండి ట్రాక్టర్ ల ద్వారా వచ్చే చెత్తను కూడా ఆ విలీన గ్రామాల్లోనే డంపు చేస్తామనిహామీ ఇచ్చారు.లిఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు,బీర్ల పద్మ,కొట్టే అంజలి, మామిడిపల్లి హేమంత్, సిపిఎం నాయకులు పున్నం రవి, వినయ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.లి

# బీసీ సంక్షేమ శాఖలో సెక్రటరీ, కమీషనర్లుగా బీసీలనే నియమించాలి

**బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సి.రాజేందర్**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

బీసీ సంక్షేమ శాఖలో సెక్రటరీ, కమీషనర్లుగా బీసీలనే నియమించాలని బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సి.రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖలో రెండు సంవత్సరాలుగా పూర్తి స్థాయి అధికారులను నియమించడం లేదని, ఇంచార్జీలతో కాలయాపన చేస్తుండటంతో బీసీల సమస్యలు పెండింగ్ లోనే ఉంటున్నాయని పేర్కొన్నారు. నాన్ బీసీగా ఉన్న బీసీ వెల్ఫేర్ కమీషనర్ నాన్ బీసీ అధికారులను ప్రోత్సహిస్తూ.. బీసీ ఉద్యోగులను వేదిస్తున్నారని ఆరోపించారు. బీసీ రెసిడెన్షియల్ సొసైటీ సెక్రటరీగా, బీసీ కార్పొరేషన్ ఎండిగా, బీసీ సంక్షేమ శాఖలోని పెద్ద పోస్టులన్ని బీసీ వ్యతిరేకులైన నాన్ బీసీలను నియమిస్తూ బీసీ సంక్షేమ శాఖను భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. మైనార్టీ శాఖలో మొత్తం మైనార్టీలను, ఎస్సీ వెల్ఫేర్ ఎస్సీలను, ఎస్టీ వెల్ఫేర్ లో ఎస్టీలను నియమిస్తూ బీసీల వెల్ఫేర్ లో మాత్రం బీసీలను నియమించకుండా నాన్ బీసీలనే ఎందుకు నియమిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారులు బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంటే మంత్రులు మౌనంగా ఎందుకు ఉంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వంగా బీసీలను అణగదొక్కేందుకే నాన్ బీసీలకు ప్రాధాన్యతనిస్తూ బీసీలను పూర్తిగా విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. బీసీల పట్ల సీఎంకు చిత్తశుద్ధి ఉంటే బీసీ సంక్షేమ



శాఖలో ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్, ఎండి తదితర పోస్టుల్లో బీసీ ఉన్నతాధికారులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు గడ్డిగొల్ల అనంతయ్య, నీల వెంకటేష్, గోరిగె మల్లేష్, జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీష్, మోడీ రాందేవ్, శివకుమార్ యాదవ్, భీంరాజ్, అంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రియా ఆసుపత్రి సేవలు గొప్పవి - జీఎం ఎన్. రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో సింగరేణి అధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాల్లో భాగంగా ఆదివారం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ కార్మికుల ఆరోగ్య రక్షణ, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా సిబ్బంది పునరంకితం కావాలని అన్నారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు, సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణలో ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్ అత్యంత వ్యూహాత్మకమైన మరియు కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. ఎంతో సుదీర్ఘమైన చరిత్ర, నమ్మకమైన వైద్య సేవల రికార్డు కలిగిన ఈ ఆసుపత్రి, రాత్రి పగలు తేడా లేకుండా ఉద్యోగుల శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం అచంచలమైన సేవలను అందిస్తూ ఏరియాకు ప్రధాన ఆరోగ్య వనరుగా నిలిచిందని కొనియాడారు. అత్యవసర సమయంలో మరియు క్లిష్టమైన ఆరోగ్య పరిస్థితుల్లోనూ వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ తమ నైపుణ్యంతో ప్రాణాలను కాపాడుతు అందిస్తున్న సేవలు అమోఘమైనవని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో అధునాతన వైద్య సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ, హాస్పిటల్ నిర్దేశించుకున్న హెల్త్ కేర్ లక్ష్యాలను సాధించి, సంస్థలోనే ఆదర్శవంతమైన ఏరియా ఆసుపత్రిగా అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో సురక్షితమైన, పరిశుభ్రమైన పని వాతావరణం, శాస్త్రీయ ఆరోగ్య రక్షణ పద్ధతుల పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల మరియు రోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, మందుల లభ్యత మరియు ఆర్థిక (ఫైనాన్స్) సంబంధిత విషయాలను అధికారులు ఉద్యోగులకు వివరించారు. ఆసుపత్రి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే సవాళ్లు మరియు వాటిని అధిగమించి రోగులకు మెరుగైన ఓపి, ఐపి సేవలను ఎలా అందించాలో చర్చించారు. ఆసుపత్రి సిబ్బంది యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం ద్వారా వైద్య



సేవల నాణ్యతను మరింత పెంచవచ్చని అధికారులు పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం తమ ఉద్యోగులకు అందించే ఉచిత వైద్య సహాయంలో నాణ్యతను మరింత మెరుగుపరచడానికి సమగ్ర నాణ్యత నియంత్రణ చర్యలను చేపట్టిందని, రోగులకు అత్యుత్తమ శ్రేణి చికిత్సను అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. వైద్య సేవలు అందించే క్రమంలో నాణ్యత మరియు రోగుల భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా తగిన జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్ అందించే చికిత్సా ప్రమాణాలకు ఎంతో మంచి పేరు ఉందని, దానిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వైద్యులు, పారామెడికల్ సిబ్బంది అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డి.జి.ఏం పర్సనల్ సి.హెచ్.అశోక్, డి.జీ.ఏం ఐ.ఈ.డి కిరణ్ కుమార్, ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్ డి.వై. సి.ఏం.ఓ మధుకుమార్, ఐ.ఈ.డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, హాస్పిటల్ వైద్య సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిప్పు రవ్వలకు నీరాజనాలు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**




మంచిర్యాల జిల్లా మందమర్రి మార్కెట్ కేంద్రంగా వీ టి అబ్రహాం స్థూపం వద్ద సింగరేణి పోరాట యోధులు గురు శిష్యులు వీటి అబ్రహాం, సీనియర్ జర్నలిస్ట్ మునీర్ సార్ లకు ఏ.ఐ.టి.యు.సి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో మునీర్ కుమారుడు మయూర్ జానీ, మునీర్ సోదరుడు సంధాని అల్లుడు బంధుమిత్రులతో కలిసి ప్రముఖులు నీరాజనాలు పట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ గురు శిష్యులు వీటి అబ్రహాం, సీనియర్ జర్నలిస్ట్ మునీర్ అంటే త్యాగధనులు అని అన్నారు. పిడిత తాడిత ప్రజలకు అండగా నిలిచి, కత్తుల బోను లాంటి నల్ల నేలకు నాయకులను అందించిన ఘనత వారి సొంతం అన్నారు. ప్రజల స్వేచ్ఛ కోసం భూస్వామి హత్య కేసులో మునీర్ జైలు జీవితం గడుపుతున్న సమయంలో ఒంటరిగా ఉన్న అబ్రహాం గారిని మందమర్రిలో హత్య చేశారు కిరాయి హంతకులు అంటూ, నర హంతక నక్సల్ ముఠాల బెదిరింపులు గురించి వివరించారు. తమకు మునీర్ పెట్టిన రాజకీయ బిక్ష గురించి మునీర్ తో ఉన్న అనుబంధం గురించి తలచుకున్నారు. అబ్రహాం స్థూపం వద్ద మునీర్ పేరిట స్తూపం ఏర్పాటు చేస్తామని వాసిరెడ్డి సీతారామయ్య హామీ ఇవ్వగా, మునీర్ పేరిట కార్యాలయం ఏర్పాటు చేస్తామని నల్లాల ఓదెలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సీతారామయ్య, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సీనియర్ నాయకులు వజీర్ సుల్తాన్, సలేంద్ర సత్యనారాయణ, భీమనాధుని సుదర్శన్, అయ్యవారి కిష్టయ్య, గూడూరి యాదిరెడ్డి బ్రదర్స్, బియ్యని పద్మ, రేఖ, ఐ.ఎఫ్.టి.యు జాఫర్, దొంతుల రాజం, అక్బర్ అలీ, దాగం మల్లేష్, గండ్ల సంపత్, వర్క్ షాప్ శర్మ, ముదిరాజ్ వెంకటేశ్వర్లు, అబ్బాస్, బర్ల సదానందం, వోడం సాగర్ బాబు, ఎగ్గటీ రాజేశ్వర్ రావు రాజమౌళి బ్రదర్స్, మేడిపల్లి సంపత్, ఓరుగొండ రాజశేఖర్, లక్ష్మణ్, కొండల్ రావు సహా అత్యంత సామాన్యమైన ప్రజలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులు "బానిస"లా

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి( సతీష్)**



బీసీ మహిళను చిత్రహింసలకు గురి చేసిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి..జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన నాయకులు దొగ్గలి శ్రీధర్ డిమాండ్... కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ తన పదవిహంకారంతో బీసీ మహిళను చిత్రహింసల గురి చేసిన సంఘటనపై వెంటనే విచారణ జరిపించి ఆమెపై చర్యలు తీసుకోవాలని, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన నాయకులు దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ కార్మికులను తమ అవసరాల కోసం ఇంటిదగ్గర పని చేయించుకోవడం తప్పు అలాంటిది తన ఇష్టానుసారంగా పనిచేయలేదని అక్కసుతో బిసి మహిళను దొంగతనం అంటి పెట్టి అలాగే ఆమెను నానా విధంగా చిత్రహింసలు గురిచేసి దానిపై ఉన్నతాధికారులు ఇంతవరకు స్పందించలేదు ఒక గెజిటెడ్ అధికారి హోదాలో ఉన్న డిప్యూటీ కమిషనర్ ఇలాంటి చర్యలు చేయడం ఎంతవరకు సమంజసం అంతేకాక కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల అధికారుల ఇండ్లలో పనిచేసే ఉద్యోగులను వారి ఇంటి దగ్గర నుండి పనిచేయకుండా వెంటనే చర్యలు తీసుకొని డివిజన్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. అధికారి అహంకారంతో ఇలా వివరిస్తే ఇప్పటికి కూడా ఉన్నతాధికారులు ఎలాంటి విచారణ చేయకుంటే బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తాం..



# అక్షర గురువు మునీర్ - మందమర్రి ప్రెస్ క్లబ్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ ఎండి మునీర్ మొదటి వర్ధంతి పురస్కరించుకొని మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ ప్రజలే వార్త, వార్తే ప్రజలుగా విరామం లేకుండా సేవలు అందించిన మునీర్ తమ అక్షర గురువు అని గుర్తుచేసుకున్నారు. నిర్బంధంలో నిజాలను వెలుగులోకి తెచ్చి అనేక కష్టాలు మునీర్ ఎదురుకున్నారని అన్నారు. దిక్కు లేని జనం కోసం మొదలైన మునీర్ ప్రస్థానం సంఘటిత అసంఘటిత రంగం అలాగే అనేక ఉద్యమాలకు తన కలం ద్వారా సేవలు అందించారని అన్నారు. మునీర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని లక్ష్యంతో వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి టిఆర్ఎస్ పట్టణ నాయకులు ఎండి అబ్బాస్, ప్రెస్ క్లబ్ పాత్రికేయులు బొడ్డు మల్లేష్, గాండ్ల సంజీవ్, తెల్ల విజయ్, గజ్జల రామచందర్, సకినాల శంకర్, ఉప్పులేటి నరేష్, శెట్టిపల్లి విజయ్, విత్తనాల శ్రీనివాస్, కడారి శ్రీధర్, బుర్ల రాజ్ కుమార్, తులసి వాసు, మద్దీ వేణుగోపాల్, సంతోష్, సొరంగం తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# ఘనంగా ముగిసిన వేసవి క్రీడా శిబిరం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో గత 25 రోజులుగా సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిబిరం సోమవారం నాటితో ముగిసింది. మంచిర్యాల జిల్లా మందమర్రిలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా ఏర్పాటు చేసిన ఈ ముగింపు వేడుకలకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జీ.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, గత నెల 4వ తేదీన ప్రారంభమైన శిబిరం సోమవారంతో ముగిసిందని అన్నారు. శిక్షణ శిబిరంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్రమశిక్షణతో కూడిన శిక్షణ పొందడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని, ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలతో విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మందమర్రి ఏరియా వ్యాప్తంగా ఉన్న నాలుగు ప్రధాన కేంద్రాలలో మొత్తం 160 మంది విద్యార్థులకు నిపుణులైన కోచ్ లతో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నట్లు మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ వాలీబాల్ మరియు ఫుట్‌బాల్ క్రీడాకారులు 45 మంది. రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం నుండి బాస్కెట్‌బాల్ మరియు అథ్లెటిక్స్ 45 మంది, సోమగూడెం భరత్ కాలనీ గ్రౌండ్ ఫుట్‌బాల్ మరియు వాలీబాల్ 45 మంది, బెల్లంపల్లి ఏ.ఎం.సి--02 గ్రౌండ్ ఫుట్‌బాల్ 25 మంది ఉన్నట్లు తెలిపారు. శిక్షణ ముగిసిన సందర్భంగా క్రీడాకారులకు సర్టిఫికెట్లను, బహుమతులను అధికారులు అందజేశారు. ఈ వేసవి శిబిరాన్ని విజయవంతం చేసిన కోచ్‌లను, క్రీడాకారుల తల్లిదండ్రులను యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ ముగింపు వేడుకల్లో ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, డి.జీ.ఏం పర్సనల్ సి.హెచ్. అశోక్, సీనియర్ ఆఫీసర్ కార్తీక్, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవి రెడ్డికి కు కృతజ్ఞతలు తెలిపిన.

## జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కమిటీలో బీసీ లను గుర్తించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరెక్టర్లు గా 7 గురికి అవకాశం కల్పించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఎమ్మెల్యే కు అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్లు గా అవకాశం పొందిన లక్కర్సు రమేష్ (నర్సంపేట), కీసరి వెంకటేశ్వర్లు(నర్సంపేట), కొలిపాక రాజయ్య(కమ్మపెల్లి), జినుకల సంపత్(రామారం), దామెర రవీందర్(ఆకుల తండ) మహిళా డైరెక్టర్లు కత్తి చైతన్య, (లక్నెపెల్లి), దోని కీర్తన, (నర్సంపేట) లకు డ్యాగల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,జాతీయ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, కార్యనిర్వహణ అధ్యక్షులు కాసుల కిరణ్ కుమార్,వేముల తిరుపతిరెడ్డిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం,తెలంగాణ కీర్తి స్వర్ణ కంకణ పురస్కారం,తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి పురస్కారం,ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఉద్యమ పురస్కారం,కాళోజి సాహితీ సేవా పురస్కారం,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పురస్కారాలకు ఈ నెల 29 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.సర్పంచ్,ఉప సర్పంచ్ లు,కౌన్సిలర్లు,కార్పొరేటర్లు, ఈవెంట్ ఆర్గనైజర్లు, ఈవెంట్ మేనేజర్లు,డ్యాన్స్ మాస్టర్లు,యాంకర్లు, సాహిత్యం,రచన,కవులు,కళాకారులు, బ్రహ్మంగారి నాటక కళాకారులు, సంగీతం, నృత్యం,భరతనాట్యం, కూచిపూడి,కోలాటం, చిత్రలేఖనం,శిల్పం, నాటకం .జానపదం. మిమిక్రీ,అవధానం, విద్య, వైద్య, ఇంద్రజాలం, ముకాభినయం, హరికథ,బుర్రకథ,ఒగ్గు కథ,రంగస్థల కళాకారులు,వాస్తు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ,భక్తి, పురోహితం,యోగా, కరాటే,వ్యవసాయం మ్యాజిక్ టీవీ కళాకారులు, డోలక్ హార్మోనియం,భజన కళ,సామాజిక సేవ, క్రీడ,షార్ట్ ఫిలిం, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థి, మహిళ, యువజన సంఘాలు,పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి,ప్రజా ప్రతినిధులు,వివిధ రంగాల్లో పని చేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు.పురస్కారాల ప్రధానోత్సవం జూన్ 14న హనుమకొండలోని టీఎన్జీవోస్ భవనంలో జరుగుతాయాన్నారు.మరిన్ని వివరాలకు 9100174351,9494400158 నంబర్లలో సంప్రదించాలన్నారు.



# మరణించిన నిరుపేద కుటుంబానికి రిషినంద్ ట్రస్ట్ మెమోరియల్ ద్వారా.

## హార్దిక సాయం పదివేలు రూపాయలు ఆర్థిక అందించిన.

## ట్రస్ట్ చైర్మన్ కొల్లూరు యోగానంద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రంగసాయిపేట రంగనాయకుల గుడి ప్రాంత నివాసి తోటకూరి కొమురయ్య మరణించడం బాధాకరం వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి దహన సంస్కార కొరకు పదివేల రూపాయలు రిసీనంద్ ట్రస్ట్ మెమోరియల్ చైర్మన్ కొల్లూరు యోగానంద ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు మండల పరిశ్రమలు, డాక్టర్ సాంబమూర్తి తదితరులు పాల్గొని వారి కుటుంబాన్ని ఓదార్చి సంతాపాన్ని తెలియజేశారు.



# 43వ డివిజన్ మామునూరు గ్రామంలో ఎండ తీవ్రత తట్టుకోలేక యువకుడు మృతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



కిలా వరంగల్ మండలం 43 వ డివిజన్ మామునూరు గ్రామం జాన్సీ నగర్ కు చెందిన కొంగ ప్రదీప్ అనే యువకుడు35 సంవత్సరాలు వడదెబ్బ కారణంగా ఆదివారం ఉదయం మృతి చెందాడు. వృత్తిరీత్యా మెడికల్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తుండేవారు ఇటీవల 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో యువకులు సైతం ఎండ తాపానికి మృత్యువాత పడుతున్నారు. వడదెబ్బకు గురైన ప్రదీపును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న సందర్భంగా మరణించాడు మృతుడు అవివాహితుడు కాగా ఎదిగిన కొడుకు వడదెబ్బ కారణంగా మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ప్రదీప్ సామాజిక కార్యక్రమాలలో చిరుకుగా పాల్గొనేవారు. వడదెబ్బ కారణంగా మరణించిన కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు.

# అంగవైకల్యంతో బాధపడుతున్న వ్యక్తికి పోయిన మొబైల్ ను.

## ద్వారా గుర్తించి అందజేసిన ఇంతేజార్ గంజ్ పోలీసులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరానికి చెందిన తౌఫీక్ అహ్మద్ అనే అంగవైకల్యంతో బాధపడుతున్న వ్యక్తి తన జీవనోపాధికి ఉపయోగించుకునే సుమారు రూ.20,000/- విలువ గల మొబైల్ ఫోను 2025 నవంబర్ నెలలో వరంగల్ సీకేఎం ఆస్పత్రి సమీపంలో పోగొట్టుకున్నాడు. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్న తౌఫీక్ అహ్మద్, తన మొబైల్ ఫోన్ పోవడంతో తీవ్ర ఆందోళనకు గురై ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ను ఆశ్రయించాడు.
ఈ విషయాన్ని గమనించిన సీఐ ఇంతేజార్ గంజ్ ఆదేశాల మేరకు ఆన్లైన్ రైటర్ కానిస్టేబుల్ సందీప్, జ్యోస్న ది (జజు×=ూా=ూా) వినియోగించి పోయిన మొబైల్ ఫోన్ను గుర్తించి స్వాధీనం చేసుకొని ఈరోజు బాధితుడు అయిన తౌఫీక్ అహ్మద్కు అప్పగించడం జరిగింది.తనకు ఎంతో విలువైన మొబైల్ ఫోన్ను తిరిగి అందజేసిన ఇంతేజార్ గంజ్ పోలీస్ సిబ్బందికి తౌఫీక్ అహ్మద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాడు.



# ప్రజా వినతులను తక్షణమే పరిష్కరించాలి.

## అదనపు కమిషనర్ చంద్రశేఖర్.

## నగర ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ.

## వివిధ విభాగాలకు చెందిన 103 ఫిర్యాదుల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజావినతులను( ఫిర్యాదులను)తక్షణమేపరిష్కరించాలని అదనపు కమిషనర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం ను పురస్కరించుకొని అదనపు కమిషనర్ తో పాటు ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు.
ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా

1. టౌన్ ప్లానింగ్......48
2. ఇంజనీరింగ్.....32
3. రెవిన్యూ..........09
4. హెల్త్ ఑ శానిటేషన్....10
5. 5. నీటి సరఫరా.....04

........................
మొత్తం = 103
........................

ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ శంకర్ లింగం వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పన్నుల అధికారి రామకృష్ణ ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చేపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ.

## ఆర్మూర్ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం.

## చేపూర్ సర్పంచ్ సారంగి శాంతి కుమార్.

**నీలగిరి వార్త**

ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ శాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పేపర్లు అందజేశారు. సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. పేదలకు గృహ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, సెక్రటరీ హరీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కటికె శ్రీనివాస్, ఓబీసీ నాయకుడు బద్దం రాజు, దుబ్బాక రాము, వార్డ్ మెంబర్ సాయిలత తదితరులు పాల్గొన్నారు.



# అంకాపూర్ విద్యార్థికి గ్రామ అభివృద్ధి కమిటీ ప్రోత్సాహం.

## పదో తరగతిలో 585 మార్కులు సాధించిన రామ్ చరణ్‌కు ఘన సన్మానం.

**నీలగిరి వార్త**

ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందించడంతో పాటు అవసరమైన ఆర్థిక ప్రోత్సాహం కూడా అందిస్తామని అంకాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కుంట గంగారెడ్డి, కార్యదర్శి జంగం మురళి తెలిపారు.ప్రభుత్వ పాఠశాల మహాత్మ జ్యోతిబాపూలేలో చదివి పదో తరగతిలో 585 మార్కులు సాధించిన అంబటి రామ్ చరణ్‌ను అంకాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్ చరణ్, తనకు ఇష్టమైన ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి ఆ రంగంలో ప్రతిభ కనబరుస్తానని తెలిపారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గ్రామం నుంచి మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి రావాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కోకిల నాగరాజు, భాస్కర రెడ్డి, వైన్స్ భాస్కర్, శేఖర్ రెడ్డి, సాయిరెడ్డి, సంతోష్, లింగారెడ్డి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.